


అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేల తీరు నిరుత్సాహకరం. 11 నిమిషాలకే బయటకు వెళ్లడం ప్రజాస్వామ్యానికి అవమానం. హాజరు కోసం మాత్రమే వచ్చి చర్చల్లో పాల్గొనడం లేదు. ప్రజల అవసరాలకు తగిన విధంగా బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తాం.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**

గురువారం 12.02.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 296 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00



# ప్రజా సంక్షేమమే లక్ష్యం - రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయం

## ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ పరమ లక్ష్యమని, రాష్ట్ర విభజన తర్వాత ఎదురైన ఆర్థిక, పరిపాలనా సవాళ్లను అధిగమిస్తూ ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. గత పాలకుల తప్పుడు నిర్ణయాల వల్ల వ్యవస్థలు నిర్వీర్యమై రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని విమర్శించారు. 2024లో ప్రజలు రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను కూటమి ప్రభుత్వానికి అప్పగించారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో పాలన కొనసాగుతోందని తెలిపారు.

**పాలనలో పారదర్శకత, విధాన సంస్కరణలు :** గత 19 నెలల్లో ప్రభుత్వం రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టిందని గవర్నర్ తెలిపారు. తొలి తొమ్మిది నెలల్లో దిద్దుబాటు చర్యలు, విధాన మార్పులు, వ్యవస్థల పునరుద్ధరణపై దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజల్లో నమ్మకం పెంచేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేశామని, 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో పది సూత్రాల ఆధారంగా పాలన సాగుతోందన్నారు. అభివృద్ధి-సంక్షేమం సమతుల్యంగా కొనసాగాలన్నదే ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

**సూపర్ సిక్స్‌తో సంక్షేమ విస్తరణ :** ఏడాదికి రూ.33 వేల కోట్ల వ్యయంతో 'సూపర్ సిక్స్'తో పాటు డీబీటీ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. 63.12 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, 66 లక్షల మందికి పైగా విద్యార్థులకు 'తల్లికి వందనం' ద్వారా ఆర్థిక సహాయం అందుతోందన్నారు. మహిళలకు 'స్త్రీశక్తి' పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, 'అన్నదాత సుఖీభవ' కింద 46.86 లక్షల రైతులకు రూ.20 వేల చొప్పున సహాయం అందుతోందని తెలిపారు. 'దీపం 2.0' ద్వారా 1.08 కోట్ల పేద కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు.

**జీరో పావర్టీ లక్ష్యంతో సమగ్ర సంక్షేమం :** ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ప్రతి కుటుంబానికి అవసరమైన పథకాలు అందిస్తున్నామని, త్వరలో ఫ్యామిలీ కార్డులు అందుబాటులోకి తేవనున్నామని తెలిపారు. పీ4 కార్యక్రమంతో పేద--ధనిక అంతరాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎవరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో 113 నియోజకవర్గాల్లో 205 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మిగిలిన చోట్ల కూడా గ్రామీణ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని వెల్లడించారు.

**ఆరోగ్యం, ఉపాధి, మహిళా సాధికారత :** యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రతి వ్యక్తికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 1.43 కోట్ల పేద కుటుంబాలకు రూ.25 లక్షల వరకు నగదు రహిత వైద్యం అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. గ్రామీణ ఉపాధి పథకం కింద పనిదినాలను 125కు పెంచడం ద్వారా గ్రామీణ ఆదాయం పెరిగిందని, ఏడాదికి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

మిగతా 2లో...

## అనధికార ఇళ్ల క్రమబద్ధీకరణకు గడువు పెంపు



- సోలార్ భూములకు ఎకరాకు రూ.30 వేల కౌలు
- 24 అజెండాలకు కేబినెట్ ఆమోదం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ప్రభుత్వ భూముల్లో అభ్యంతరం లేని అనధికార ఇళ్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అమలులో ఉన్న ఈ పథకానికి గడువును ఈ ఏడాది జూన్ 30 వరకు పొడిగించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని వల్ల వేలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కులు లభించే అవకాశం ఏర్పడింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి చట్టబద్ధత కల్పించడం, నివాస భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చర్య తీసుకున్నట్లు మంత్రులు తెలిపారు. గతంలో నిర్ణయించిన గడువులో పలు కుటుంబాలు దరఖాస్తులు సమర్పించలేకపోయిన నేపథ్యంలో మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో గడువును పెంచినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం తీసుకునే అసైన్డ్ భూములకు ఎకరాకు ఏడాదికి 30 వేల రూపాయల కౌలు చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

మిగతా 2లో...

## ఐక్యంగా మరో 15 ఏళ్లు కూటమి పాలన సాగాలి



- ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు పిలుపు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం నిలకడగా సాగాలంటే గుజరాత్ తరహాలో ఒకే కూటమి ప్రభుత్వం దీర్ఘకాలం కొనసాగాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల సమయంలో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే ఆత్మవిశ్వాసం, ఐక్యత ఇకపై కూడా కొనసాగాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.

గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వంపై ప్రజల మద్దతు మరింత పెరిగిందని, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు నేలమీద కనిపించే స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తమ నియోజకవర్గాల్లో చేపట్టిన పనులపై ఓనర్‌షిప్ తీసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోతే ఈ స్థాయి పురోగతి సాధ్యమయ్యేదే కాదన్నారు.

**సభను ప్రజావిశ్వాసంతో నడుపుదాం :** అసెంబ్లీ సమావేశాలు కేవలం రాజకీయ ఆరోపణలకు వేదిక కాకుండా ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చలకు కేంద్రంగా మారాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సభ్యులంతా తప్పనిసరిగా సభలో ఉండాలని, తాను కూడా ప్రతి చర్చను గమనిస్తానని సీఎం చెప్పారు. ప్రజలు "మా సమస్యలపై మా ఎమ్మెల్యేలు మాట్లాడారు, మంత్రులు సమాధానం చెప్పారు" అని అనుకునేలా సభ నడవాలన్నారు.

**కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలి: పవన్ కల్యాణ్ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, గత 20 నెలల్లో ఎదురైన సవాళ్లను ఐక్యంగా అధిగమించామని అన్నారు. వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసాన్ని దాటుకుని రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపిస్తున్నామని చెప్పారు. పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉంటే అంతర్గతంగా పరిష్కరించుకోవాలని, కూటమి ధర్మానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు.

మిగతా 2లో...

### ఫీజు రీయింబర్స్ మెంట్

## బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీ విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2024-25 ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ కోసం రూ.1198 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసినట్లు వెల్లడించారు. వీటిలో బీసీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కు రూ.258.23 కోట్లు, అదనపు నిధుల కింద రూ.477.77 కోట్లు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.365.07 కోట్లు, మైనారిటీ విద్యార్థులకు రూ.98.92 కోట్లను విడుదల చేసినట్లు మంత్రి వివరంచారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా వేలాది మంది విద్యార్థులకు చదువులో ఆర్థిక భారం తగ్గుతుందని ఆశించారు. ఇకపై విద్యార్థుల చదువులకు ఎలాంటి అడ్డంకులు ఎదురుకావని తల్లిదండ్రులు, విద్యార్థులకు హామీ ఇస్తున్నట్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. పెండింగ్ బకాయిలను క్లియర్ చేసి.. భవిష్యత్ లో కూడా సకాలంలో సహాయం అందేలా చూస్తామన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివితే ప్రభుత్వం ఎప్పుడూ తోడుంటుందని భరోసా ఇచ్చారు.

## అసెంబ్లీలో తొలిరోజు ఉద్రిక్తత



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఎపి అసెంబ్లీ రేపటికి వాయిదాపడింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలిరోజు బుధవారం ఉద్రిక్తత నెలకొంది. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం ప్రారంభం కాగానే వైసిపి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఎపిలో శాంతిభద్రతలు కాపాడాలని నినాదాలు చేశారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ్యుల హక్కులను కాపాడాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని,

మిగతా 2లో...

## మార్చి 7 వరకు ఎపి అసెంబ్లీ సమావేశాలు




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఎపి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన బిఎసి సమావేశం ముగిసింది. మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని, అవసరమైతే పొడిగించాలని నిర్ణయించారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ఈనెల 14న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బడ్జెట్‌పై చర్చ జరగనుంది. 18న ఆర్థిక మంత్రి సమాధానం ఇవ్వనున్నారు.

## మహా శివరాత్రికి నిరంతర విద్యుత్




- విద్యుత్ డిస్కాములకు ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** రాబోయే మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలు , పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో ఏ విధమైన అంతరాయం లేకుండా నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ డిస్కమ్‌లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

ఇంధన శాఖ మంత్రి బుధవారం డిస్కమ్‌ల సీఎండీలు ఎల్.శివశంకర్, ఐ.పృధ్వీ తేజ్, పి.పుల్లారెడ్డి లతో పాటు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే శివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా సన్నద్ధతపై ఆయన సమీక్షించారు.

పెద్ద సంఖ్యలో భక్తులు ప్రధాన శివాలయాలు , ఇతర దేవాలయాలకు వెళ్లే అవకాశం ఉన్నందున, నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత అవసరం అని మంత్రి పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం కోసం, ధార్మిక కార్యక్రమాలు అంతరాయం లేకుండా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.

పండుగ కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ విద్యుత్ అందించేలా ఏర్పాట్లు చేయాలని,

## 11వ తేదీ.. 11 మంది.. 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** చాలాకాలం తర్వాత ఏపీ అసెంబ్లీకి వచ్చిన జగన్.. కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. అసెంబ్లీ వాయిదా తర్వాత లాబీలో కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో ముచ్చటించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. వైసీపీ నేతలపై సరదా వ్యాఖ్యలు చేశారు. 11 మంది ఎమ్మెల్యేలు 11వ తేదీన 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారుగా అని సెటైర్లు వేశారు. పైన ఒక్కటంటే ఒక్క నిమిషం కూడా అసెంబ్లీలో ఉండలేదని వ్యాఖ్యలు చేశారు. సభ్యులు సభా సంప్రదాయాలు పాటిస్తే అందరికీ మంచిదని, వాళ్లు రూల్స్ పాటించకుండా ఇతరులను అనడం మంచిది కాదన్నారు. స్పీకర్ చేసిన వ్యాఖ్యలతో అసెంబ్లీ లాబీలో ఉన్న సభ్యులు నవ్వుకున్నారు.

## కలకలం.. నలుగురు మంత్రులకు బెదిరింపు లేఖలు









**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీలో నలుగురు మంత్రులకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు రావడం తీవ్ర కలకలం రేపింది. మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ లకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు అందడం మంత్రులు, నేతల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. అసెంబ్లీ లాబీలో ఈ వ్యవహారంపై విస్తృతంగా చర్చ జరిగింది. తనకు బెదిరింపు లేఖలు రాయడంపై మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. తాను మంత్రిగా పర్యవేక్షిస్తున్నది చాలా చిన్న శాఖ అని, బెదిరింపు లేఖతో తన కుటుంబ సభ్యులు ఆందోళన చెందారన్నారు. తాను వ్యక్తిగతంగా, శాఖాపరంగా ఏ తప్పుచేయలేదని, అలాంటపుడు మావోయిస్టులకు లేఖ రాయాల్సిన పనేముందన్నారు. ఇది ఎవరో మావోయిస్టుల పేరుతో కావాలనే లేఖలు రాసినట్లుగా అనుమానం కలుగుతోందన్నారు. లేఖలపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ప్రస్తుతం విచారణ జరుగుతుందని తెలిపారు. దీనివెనుక ఉన్నదెవరైనా చట్టం కఠినంగా శిక్షిస్తుందని పేర్కొన్నారు.

### మెనూ అమలులో కక్కుర్తి పడితే

## సహించేది లేదు




- హాస్టళ్ల వార్డెన్లకు మంత్రి సవిత హెచ్చరిక
- నీతి, నిజాయతీ, నిబద్ధతతో పనిచేయండి
- రాబోయే టెన్త్ పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి
- ఆర్థిక ఇబ్బందులున్నా బీసీ హాస్టళ్లకు పెద్ద ఎత్తున నిధులిస్తున్నాం
- తరుచూ హాస్టళ్లను సందర్శించాలి : మంత్రి సవిత ఆదేశం
- గుంటూరులో పది జిల్లాల బీసీ హాస్టళ్ల వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, డీబీసీడబ్ల్యూవోలతో మంత్రి సవిత సమీక్ష

2 లో

# ప్రజా సంక్షేమమే లక్ష్యం రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయం



(మొదటి పేజీ తరువాయి)

**పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక వసతులు :** సీఐఐ సదస్సు ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు 610 ఎంఓయూలు కుదిరాయని, వీటితో 16 లక్షలకుపైగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. 175 ఎంఎస్ఎంఈ పార్కులు, విశాఖ--చెన్నై పారిశ్రామిక కారిడార్, కొప్పర్తి, ఓర్వకల్లు క్లస్టర్ల ద్వారా రాష్ట్రాన్ని పరిశ్రమల హబ్‌గా మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌తో రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని చెప్పారు.

**ఆర్థిక వృద్ధి గణాంకాలు :** 2025-26 నాటికి రాష్ట్ర జీఎస్డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని, తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని గవర్నర్ వెల్లడించారు. వ్యవసాయ రంగం 7.83 శాతం, పరిశ్రమలు 9.73 శాతం, సేవల రంగం 12.94 శాతం వృద్ధిని నమోదు చేశాయని తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని గవర్నర్ స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధితో రాష్ట్రాన్ని సమగ్ర ప్రగతిపథంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఐక్యంగా మరో 15 ఏళ్లు కూటమి పాలన సాగాలి



(మొదటి పేజీ తరువాయి)

**కేంద్ర సాయంతోనే పురోగతి :** అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి కీలక ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ముందుకు సాగుతున్నాయని సీఎం తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర సాయంతో లాభాల బాట పట్టించామని, ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభం నమోదు కావడం గర్వకారణమన్నారు.

**20 నెలల్లో 60 ప్రధాన విజయాలు :** కూటమి ప్రభుత్వం తక్కువ కాలంలోనే రాష్ట్రాన్ని "విధ్వంసం నుంచి వికాసం" వైపు తీసుకువచ్చిందని సీఎం తెలిపారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం-2, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా, అన్న క్యాంటిన్లు, మెగా డీఎస్సీ, రోడ్ల నిర్మాణం, పరిశ్రమల పెట్టుబడులు, ఐటీ హబ్‌లు, క్వాంటం వ్యాలీ, విశాఖ గూగుల్ డేటా సెంటర్, విశాఖ స్టీల్ పునరుజ్జీవనం, పోలవరం వేగవంతం వంటి 60 కీలక కార్యక్రమాలను సమావేశంలో వివరించారు.

రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.28 శాతానికి చేరిందని, మూలధన వ్యయం పెరిగిందని తెలిపారు. నీటి భద్రత, సాగునీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, ఉచిత ఇసుక, సోలార్ రూఫ్‌టాప్‌లు, మహిళా ఉపాధి పథకాలు వంటి కార్యక్రమాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని చెప్పారు.

**ప్రజల్లోకి తీసుకెళ్లాలి :** ఈ విజయాలను ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెంచాలని సీఎం సూచించారు. "ఐక్యతే మన బలం. అదే మన విజయానికి మూలం" అని పేర్కొంటూ సమావేశాన్ని ముగించారు.

## అసెంబ్లీలో తొలిరోజు ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్లు చేశారు. వైసిపి సభ్యుల ఆందోళన, నినాదాల మధ్యే గవర్నర్ ప్రసంగం కొనసాగింది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ఈనెల 14 న బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. నెలరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

## మహా శివరాత్రికి నిరంతర విద్యుత్

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు 24x7 మెయింటెనెన్స్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. అనుకోని సమస్యలు తలెత్తకుండా ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పంపిణీ లైన్లపై ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా తక్షణ పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని, ఫీల్డ్ అధికారులందరూ అలర్ట్‌గా ఉండి కచ్చితమైన పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి ఆదేశించారు.

మహా శివరాత్రి సందర్భంగా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఉండేలా చూడటం ప్రాధాన్యమైన , కాలపరిమితి కలిగిన పని అని, భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకునేలా ప్రతి డిస్కమ్ సక్రమంగా చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# రేషన్ అక్రమ రవాణా కట్టడికై విజిలెన్స్ విస్తృత తనిఖీలు.

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** పక్క దారి పడుతున్న రేషను బియ్యాన్ని అరికట్టటమే ధ్యేయంగా ఇప్పటికే విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు.ఎన్నో చర్యలు . తీసుకున్నారు దానికి కొనసాగింపులో భాగంగా బుధవారం అనగా మధ్యాహ్నం పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం సీతారాంపు రం లెల్ల అప్పి రెడ్డి ఇంటి వద్ద అక్రమముగా నిల్వచేసి తరలిస్తున్న ప్రజా పంపిణీ 82 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బస్తా ఒకింటికి సుమారు 50 కేజీల చొప్పున 37.25 క్వింటాళ్ళ (3725 కేజీల)గుణా బియ్యంను స్వాధీన పరచుకున్నారు. దీనిపై 6ఏ కేసు తో పాటు పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారం చేస్తున్న అచ్చంపేటకు చెందిన ముండ్రు వీరభద్ర రావు అనే వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయవలసినదిగా రొంపిచెర్ల సి ఎస్ డి టిపిల్లి సునీత ని విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీలలో, విజిలెన్స్ అధికారులు జి అనిల్ బాబు, అసిస్టెంట్ జియాలగిస్ట్, కె.అమీర్ సబ్‌ఇన్స్పెక్టర్, రొంపిచర్ల సి ఎస్ డి టి లు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనధికార ఇళ్ల క్రమబద్ధీకరణకు గడువు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి రెండు సంవత్సరాలకు 5 శాతం చొప్పున పెంపు వర్తింపజేయాలని కూడా నిర్ణయించింది. ఈ మేరకు పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

గ్రామ, వార్డు సచివాలయాల పేర్లను ఇకపై "స్వర్ణ గ్రామం -- స్వర్ణ వార్డులు"గా మార్చేందుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి వనరుల సంరక్షణ, నిర్వహణకు సంబంధించి 7,189 పనులకు పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు కూడా ఆమోదం లభించింది.



గాజువాక రెవెన్యూ పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ ఉన్న అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో ఆరు నెలలు పొడిగించేందుకు కేబినెట్ అనుమతించింది. ఇదే సమయంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఉన్న అనధికార ఇళ్ల క్రమబద్ధీకరణ గడువును జూన్ 30 వరకు పెంచాలని మరోసారి స్పష్టం చేసింది.

ఏలూరు జిల్లా తోటపల్లిలో 45.6 ఎకరాల ప్రభుత్వ భూమిని కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే నంద్యాల జిల్లా సంజామల మండలం నోస్సం గ్రామంలో 250 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టు కోసం 1,500 ఎకరాల భూమిని ఎకరాకు ఏడాదికి 31 వేల రూపాయల చొప్పున ఇవ్వడానికి అనుమతించింది.

ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్‌డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటు చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి మెరినా ప్రాంతాన్ని పీపీపీ విధానంలో అభివృద్ధి చేసేందుకు 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన టెండర్లు ఆహ్వానించాలని కూడా నిర్ణయించింది. యాగంటిలో 1,000 మెగావాట్లు, రాజుపాలెంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టులను ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేయనున్నట్లు కేబినెట్ స్పష్టం చేసింది. జలజీవన్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్‌కు 12 వేల కోట్ల రూపాయలు విడుదలకు కేంద్రం అంగీకరించిందని సీఎం తెలిపారు. ఈ పనులు మూడేళ్లలో పూర్తి చేయాలని, జిల్లాల్లో జరుగుతున్న ప్రాజెక్టులను నిర్దిష్ట సమయంలో పూర్తిచేయాలని ఇన్‌ఛార్జ్ మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు.

మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ పరిణామాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించారు. శాసనసభలో మంత్రుల జవాబులు క్లుప్తంగా, ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలని సూచించారు. శ్రీశైలంలో భక్తులపై పోలీసుల తీరుపై స్పందిస్తూ, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని వ్యాఖ్యానించారు. ఇలాంటి సందర్భాల్లో ముందుగానే మైక్ ద్వారా సమాచారం ఇవ్వాల్సిందని అభిప్రాయపడ్డారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత



- విద్యుత్ ఉద్యోగుల పని ఒత్తిడి తగ్గించేందుకు నూతన నియామకాలు
- గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థని గాడిలో పెడుతున్నాం
- బీసీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో మంత్రి గొట్టిపాటి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను ప్రథమ ప్రాధాన్యతతో పరిష్కరిస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్ ను ఎమ్మెల్యే, పీయుసీ ఛైర్మన్ కూన రవికుమార్ తో కలిపి మంత్రి గొట్టిపాటి సచివాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ప్రజల్లో సంతృప్త స్థాయిలు పెరిగేలా విద్యుత్ ఉద్యోగులు విధులు నిర్వహించాలని సూచించారు. అదే విధంగా విద్యుత్ ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించేందుకు సీఎం చంద్రబాబు అనుమతితో త్వరలోనే నూతన నియామకాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. మెడికల్ ఇన్సూరెన్స్ లిమిట్ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యుత్ ఉద్యోగులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన డిమాండ్లలో 90 శాతంపైగా పరిష్కరించామని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ట్రూ అప్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసిన రాష్ట్రం కూడా దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. ప్రైవేటు సంస్థల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లను తగ్గించడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న వనరులను వినియోగించుకుని రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ఏదేమైనా విద్యుత్ ఉద్యోగులకు అన్ని విషయాల్లోనూ సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి భరోసా ఇచ్చారు.

పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ., ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన విద్యుత్ సంస్కరణలను నేడు దేశంలో అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. టీడీపీ అంటేనే బీసీలు అని.., బీసీలు అంటేనే టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలాకీ శ్రీనివాసరావు మాట్లాడుతూ., ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పీఆర్సీ, డీఏ, ఇంక్రిమెంట్లతో పాటు విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కే.అప్పారావు, ఫైనాన్స్ సెక్రటరీ ఎస్.వెంకటరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ జీ.రాము, బీసీ సంఘం నేత కేశన శంకర్రావుతో పాటు వివిధ జిల్లాల నుంచి పలువురు ఉద్యోగ సంఘ నేతలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దీనదయాల్ ఉపాధ్యాయ ఆశయాలే బీజేపీకి మార్గదర్శకం




- గుంటూరు జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా దీనదయాల్ వర్ధంతి

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన, గుంటూరు తూర్పు ఏడవ మండల అధ్యక్షుడు మల్లాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ నిర్మాత పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం స్థానిక చలమయ్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకుడు, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ, నిరాడంబర జీవితం, త్యాగం, సేవ భావమే ఉపాధ్యాయ తత్వమని అన్నారు. 'ఏకాత్మ మానవతావాదం' సిద్ధాంతం ద్వారా సమాజంలో మానవీయ విలువలను బలపరిచారని తెలిపారు. హిందూ సమాజ ఐక్యత కోసం పనిచేసిన ఆయన, సత్కారాలు, బహుమతులను కూడా స్వీకరించని వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలిచారని చెప్పారు. ప్రజల్లో కలిసిపోయి సాధారణ వ్యక్తిలా జీవించిన మహనీయుడిని స్మరించుకోవడం గర్వకారణమన్నారు.

జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ, 'అంత్యోదయ' సూత్రం ద్వారా చివరి వ్యక్తి అభ్యున్నతే నిజమైన అభివృద్ధి అనే దిశను దేశానికి చూపించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఆలోచనలు నేటికీ సమాజ మార్పుకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆయన ఆశయాల సాధన కోసం కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కెవి సుబ్బారావు, సాధు రామకృష్ణ, కుమార్ గౌడ్, పాలపాటి రవికుమార్, నాగమల్లేశ్వరి యాదవ్, ఈదర శ్రీనివాసరెడ్డి, నేరెళ్ల మాధవరావు, దేసు సత్యనారాయణ, భజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాసరావు, మేరీ సరోజిని, వాసుదేవ నాయుడు, నారాయణరెడ్డి, రమణ, కుందూరు నాగేశ్వరరావు, డాక్టర్ రాధామాధవి, ధారా అంబేద్కర, యశ్వంత్, శ్రావణ కుమారి, రఫీ, రషీద్, రాజేష్ నాయుడు, రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి, నందకిషోర్, కారంశెట్టి రమేష్, జగదీష్, మాధవరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా పల్నాడు జిల్లా ఇన్చార్జిగా మోతే శేషగిరిరావు



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా పల్నాడు జిల్లా ఇన్చార్జిగా మోతే వెంకట శేషగిరిరావును పార్టీ అధిష్టానం నియమించింది. గుంటూరు జిల్లా పరిధిలో గత 13 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి సేవలందించిన ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడంతో కార్యకర్తల్లో హర్షం వ్యక్తమవుతోంది.

మోతే వెంకట శేషగిరిరావు నాగార్జున యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేశారు. పార్టీ వివిధ విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ అనుభవం సంపాదించిన ఆయన, క్రమశిక్షణ, నిబద్ధతతో నాయకత్వానికి విశ్వాసం పొందారని పార్టీ వర్గాలు తెలిపాయి.

ఈ సందర్భంగా మోతే శేషగిరిరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, అలాగే సహకరించిన సీనియర్లు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. అప్పగించిన బాధ్యతను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మెనూ అమలులో కక్కుర్తి పడితే సహించేది లేదు

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజన, వసతి సౌకర్యాలు కల్పించేలా సంక్షేమ శాఖ అధికారులు నిబద్ధతతో బాధ్యతగా విధులు నిర్వహించాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశించారు.

మంగళవారం స్థానిక గుంటూరు వైద్య కళాశాల ఎదుట ఉన్న ఏపీఎన్జీవో కల్యాణ మండపం లో రాష్ట్ర వెనుకబడిన తరగతులు, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత, రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఎక్స్ అఫిషియల్ సెక్రటరీ సత్యన్నారాయణ ప్రాంతీయ జిల్లాల బీసీ సంక్షేమ అధికారులు,సహాయ బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వసతి గృహాల నిర్వహణ, రాబోయే టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనపై ప్రాంతీయ జిల్లాలైన గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, వెస్ట్ గోదావరి, ప్రకాశం, మార్కాపురం, ఎస్ పీ ఎస్ ఆర్ నెల్లూరు జిల్లాల వసతి గృహ సంక్షేమ అధికారులతో జిల్లాల వారీగా, వసతి గృహాల వారీగా మంత్రి సమీక్ష నిర్వహించారు. వసతి గృహాల్లో డైట్ మెనూ అమలు, మంచినీటి సరఫరా,వార్డెన్ల పనితీరుపై పబ్లిక్ పెర్సెప్షన్ లో నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిన వసతి గృహాల సంక్షేమ అధికారులు పనితీరు మార్చుకోవాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారు ఉత్తమమైన మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహాల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వెనుకబడిన తరగతులు, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెనుకబడిన తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన




మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గత ప్రభుత్వంలో ఉన్న రూ. 110 కోట్ల డైట్ చార్జీల బకాయిలు చెల్లించడంతోపాటు, ఇప్పటి వరకు అన్ని వసతి గృహాల డైట్ చార్జీలను పెండింగ్ లేకుండా చెల్లించడం జరుగుతుందన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థుల సైతం తమ పిల్లలుగానే భావించి సంక్షేమ అధికారులు వారికి సక్రమంగా డైట్ అమలు చేయడంతో పాటు, నాణ్యమైన విద్యను అందించేలా ఇతర శాఖలకు ఆదర్శంగా పనిచేయాలన్నారు. కొంతమంది సంక్షేమ అధికారుల నిర్లక్ష్యమైన పనితీరు వల్ల మొత్తం శాఖకే చెడ్డ పేరు తెస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 397 వసతి గృహాలకు రూ. 13.10 కోట్లతో , జిల్లాలోని మినరల్ ఫండ్స్ దాదాపు రూ. 30 కోట్లతో మౌలిక సౌకర్యాలు ,మరమ్మత్తులు చేయటం జరిగిందన్నారు. మరిన్ని మౌలిక సౌకర్యాల కోసం ఎస్-ఎస్సీఐ నిధులు రూ. 20 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా రూ. 20 కోట్లతో యూపీఎస్ లు, సురక్షితమైన తాగునీరు కోసం రూ. 15 కోట్ల తో ఆర్వో ప్లాంట్లు, రూ. 6 కోట్లతో దోమల నివారణకు మస్కిటో ప్రూఫింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్ నిధులతో 971 మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రారంభించామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూరు శాతం వాటి అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. కిచెన్లలలో రూ. 20 కోట్ల తో వంట సామాగ్రిని సమకూర్చడం జరిగిందని, భద్రత కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. విద్య విలువ తెలిసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో వసతి గృహాల్లోనూ సూపర్ ఫైవ్ రైస్ ను అందిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో పరిశుభ్రత కోసం 1300 మంది శానిటేషన్ వర్కర్లను, విద్యార్థులకు అనుగుణంగా కామటి, కుక్ లను నియమించుకునేందుకు 142 అదనపు పోస్టను మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారులకు వాహనాల అలెవెన్సులు అందిస్తున్నామన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలకు రూ. 500 కోట్ల తో 10 నూతన భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. వసతి గృహాల్లోని పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా వార్డెన్లు విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్లో లెర్నింగ్ విద్యార్థులకు మరింత శిక్షణ అందించాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్న సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిశితంగా పరిశీలిస్తున్నారని, ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో సమీక్షించి తక్షణమే చర్యలు తీసుకునేలా సూచనలు అందిస్తున్నారని అన్నారు. వసతి గృహాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా పర్యవేక్షించాలని, డైట్ ఖచ్చితంగా అమలు చేయాలని, సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు.. విద్యార్థులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు ఎఫ్ ఆర్ ఎస్ లో హాజరు కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించబోమని, పిల్లలకు పెట్టే మెనూలో కక్కుర్తి పడితే సహించేదిలేదని హెచ్చరించారు. విద్యార్థుల భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు పునాదివేసేలా తీర్చిదిద్దేందుకు సంక్షేమ అధికారులు కృషి చేయాలన్నారు.

రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ వసతి గృహాల్లో మెను అమల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా బిసి సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు వసతి గృహాలను నిరంతరం తనిఖీ చేసి, సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్చార్జి వార్డెన్లు ఉన్న వసతి గృహాల నిర్వహణను ఎబిసిడబ్ల్యుసి లు పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేసేలా.నాణ్యమైన విద్య బోధన, వసతి, భోజన సౌకర్యాలు కల్పించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా వార్డెన్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

బీసీ సంక్షేమ శాఖ ఎక్స్ అఫిషియల్ కార్యదర్శి సత్యన్నారాయణ రాజు మాట్లాడుతూ పబ్లిక్ పెర్సెప్షన్ వసతి గృహాల మరింతగా మెరుగుపర్చుకోవాలి. నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిన అంశాలను వెంటనే సరిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పదవ తరగతిలో స్లో లెర్నింగ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ అధికారులు కృషి చేయాలి అన్నారు. బీసీ సంక్షేమ శాఖ మినిస్ట్రీయల్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత ఆవిష్కరించారు మంత్రి ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు.

సమావేశంలో ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీ లత, జాయింట్ డైరెక్టర్లు శ్రీధర్ రెడ్డి, రాజు, గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ అధికారి మయూరి,గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, వెస్ట్ గోదావరి, ప్రకాశం, మార్కాపురం, ఎస్ పీ ఎస్ ఆర్ నెల్లూరు జిల్లాల బీసీ సంక్షేమ అధికారులు, సహాయ బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.




## కొత్తగా 4 ఇసుక రీచ్‌లకు ఈ-టెండర్ ద్వారా ఏజెన్సీల ఎంపిక

- ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం

**విజయవాడ, ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మెంబర్ కన్వీనర్ అలా శ్రీనివాస్ కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో కొత్తగా గుర్తించి, అన్ని అనుమతులు పొందిన నాలుగు ఇసుక రీచ్‌లలో మాన్యువల్ పద్ధతిలో ఇసుక త్రవ్వకాలు నిర్వహించేందుకు ఈ-టెండర్ ద్వారా ఏజెన్సీలను ఎంపిక చేయాలని నిర్ణయించారు. అవి మక్కాపురం, పటూరు, మున్నలూరు, ఘనిఅటకూరు రీచ్‌లు. అదేవిధంగా, సెమీ మెకనైజ్డ్ పద్ధతిలో ఇసుక త్రవ్వకాలకు అనుమతులు పొందిన పక్కునూరు4 ఇసుక రీచ్‌కు కూడా ఈ-టెండర్ ప్రక్రియ ద్వారా ఏజెన్సీలను ఎంపిక చేయాలని నిర్ణయించారు. పట్టా భూములలో ఇసుక వెలికితీతకు అనుమతులు పొందిన పట్టాదారులైన మక్కాపురం గ్రామానికి చెందిన జ్వాలా ప్రసాద్, దాములూరు గ్రామానికి చెందిన గంటా లక్ష్మణ్‌లకు ఇసుక త్రవ్వకం, రవాణాకు అనుమతులు మంజూరు చేశారు. జిల్లాలో ఎలాంటి ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఉచిత ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అలాగే ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఘనంగా చనుమోలు వెంకటరావు జయంతి వేడుకలు

- ఇబ్రహీంపట్నంలో విగ్రహానికి పూలమాలలు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్డులోని చనుమోలు వెంకటరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతి వేడుకలను కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చనుమోలు వెంకటరావు చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. చనుమోలు వెంకటరావు (19322008) కృష్ణా జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాగా, ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యుడిగా విశేష సేవలు అందించారు. ఆయన మైలవరం నియోజకవర్గం నుంచి ఐదు సార్లు (1967, 1972, 1978, 1985, 2004) ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రోడ్లుభవనాలు, వ్యవసాయం, మేజర్ మరియు మధ్య తరహా నీటిపారుదల శాఖల మంత్రిగా పనిచేసి ప్రజల అభివృద్ధికి కృషి చేశారని నేతలు గుర్తుచేశారు. జూలై 8, 2008న హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో 76 ఏళ్ల వయస్సులో ఆయన మరణించారని తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చనుమోలు రాము, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఇబ్రహీంపట్నం మండల ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, చనుమోలు నారాయణ, రావి ఫణి, చుట్టుకుదురు శ్రీనివాసరావు, కోయ నెహ్రూ, మైల సైదులు, నడకుదుటి విఘ్నేశ్వరరావు, కూటమి నేతలు, అభిమానులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చనుమోలు వెంకటరావు జయంతి వేడుకలు

- మైలవరంలో విగ్రహానికి పూలమాలలు



**మైలవరం, ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

స్థానిక మూడు బొమ్మల సెంటర్‌లో స్వర్గీయ చనుమోలు వెంకటరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చనుమోలు వెంకటరావు చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. చనుమోలు వెంకటరావు (19322008) కృష్ణా జిల్లాకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యుడిగా విశేష సేవలు అందించారని తెలిపారు. ఆయన మైలవరం నియోజకవర్గం నుంచి ఐదు సార్లు (1967, 1972, 1978, 1985, 2004) ఎమ్మెల్యేగా ఎన్నికై, రోడ్లుభవనాలు, వ్యవసాయం వంటి కీలక శాఖల్లో పనిచేశారని గుర్తుచేశారు. మైలవరం నియోజకవర్గంలో రోడ్లు, భవనాలు, వ్యవసాయం, మేజర్ మరియు మధ్య తరహా నీటిపారుదల శాఖల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రామకృష్ణ, బ్లాక్ అధ్యక్షుడు దోసపాటి గిరిధర్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అన్నవరపు దుర్గారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మసనం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత కీలకం

- సురక్షిత బ్యాంకింగ్‌పై అవగాహన పెంపొందించుకోవాలి
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుందని.. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సురక్షిత బ్యాంకింగు విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు అలవాట్లపై అవగాహన పెంపొందించుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పివీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ వివిధ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులతో కలిసి ఆర్‌బీఐ – ఆర్థిక అక్షరా స్యత వారోత్సవాల (ఫిబ్రవరి 9 నుండి 13 వరకు)కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజల్లో ఆర్థిక అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక మో సాల నుంచి రక్షణ పొందేందుకు కూడా అవగాహన అవసరమన్నారు. ఈ నేపథ్యంలో వారోత్సవాల్లో భాగం గా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతా యుత ఆర్థిక ప్రవర్తన, బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు, డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలి పారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం కె.ప్రియాం క, జీ ఎం డీఐసీ మధు, ఎస్‌బీఐ కోఆర్డినేటర్ జగదీష్, కెనరా బ్యాంక్ కోఆర్డినేటర్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైజ్‌తో మహిళల ఆర్థిక సాధికారతకు పునాది

- వన్ ఫ్యామిలీ వన్ ఆంత్రప్రెన్యూర్ లక్ష్య సాధనకు కృషి
- రైజ్ కేంద్రం కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ




**గుంటుపల్లి, ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

రూరల్ ఇంక్యుబేషన్ స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ (రైజ్) కేంద్రం ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు విశేషంగా తోడ్పాటు లభిస్తుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు రైజ్ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రాన్ని కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. మహిళలకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి అవకాశాలు, మార్కెటింగ్ సహకారం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న వన్ ఫ్యామిలీ వన్ ఆంత్రప్రెన్యూర్ సాధనలో రైజ్ కేంద్రం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు రైజ్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ సదుపాయాలను పూర్తిగా వినియోగించుకుని స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు ఉత్పత్తి దశ నుంచి మార్కెటింగ్ దశ వరకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. రైజ్ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ చేపడుతూ, నాణ్యమైన శిక్షణ అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

- సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యత
- ప్రత్యేక దర్శనాలకు ఎటువంటి పాసులు జారీ చేయబడవు
- మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ, ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రాలలో మహా శివరాత్రి సందర్భంగా సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ ఎటువంటి అసౌకర్యం లేకుండా చక్కని దర్శనం కలిగేలా మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వివేకానంద హాల్ లో ఈ నెల 15న మహా శివారాత్రి సందర్భంగా ఫిబ్రవరి 13 నుండి 18 వరకు పిఠాపురం, సామర్లకోట ప్రసిద్ధ శైవ క్షేత్రాలతోపాటు మిగిలిన ప్రాంతాల్లో మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో కలసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రాలైన పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవాలయం, సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమారా రామ భీమేశ్వర స్వామి దేవాలయాలకు లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరు అవుతారని వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత ఏడాది పిఠాపురం 70 వేల వరకు భక్తులు వచ్చారని అంతకు మించి భక్తులు వస్తారని అంచనా వేయటం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా క్యూ లైన్లు, నీటి సరఫరా, ఆహారం, స్నానాల ప్రాంతాలలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మంచినీటి నాణ్యతను పరీక్షించి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పుణ్య స్నానాల కోసం పాదగయ పుష్కరిణికు ఏలేరు ద్వారా కొత్త నీరు చేరే విధంగా నేటి నుండే నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. రెండు శైవ క్షేత్రాలలో ప్రాథమిక వైద్యసేవలు అందించేందుకు వైద్యులను, వైద్య సిబ్బందిని నియమిస్తు న్నామన్నారు. 108 వాహనాలు కుడా అందుబాటులో ఉంచడం జరుగుతుదన్నారు. తుని, సామర్లకోట, కాకినాడ సౌత్, తాళ్లరేవు, జగ్గంపేట నుండి మూడు మార్గాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా స్కూల్స్ కి సెలవు దినాలు కావడంతో స్కూల్ బస్సులు వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రెండు శైవ క్షేత్రాలలో క్యూ లైన్ల వద్ద శాశ్వత బారీ కేడింగ్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారి సూచనల మేరకు విఐపి, ప్రోటోకాల్ దర్శనాలను క్రమబద్ధీకరిస్తూ సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధ్యాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. లింగోద్భవ పూజా సమయంలో అంత్రాలయంలో దర్శనాలు రద్దు పరచడం జరిగిందన్నారు. ఈ విషయంలో వీఐపిలు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. మధ్యాహ్నం 1 గంట నుంచి మద్యాహ్నం 3 గంటల మధ్యే వీఐపిలకు ప్రోటోకాల్ దర్శనం కల్పించబడుతుందన్నారు. మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక దర్శనం కోసం ఎటువంటి పాసులు జారీ చేయడం లేదని ఆయన స్పష్టం చేసారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఏపీఈపీడీసీఎల్ అధికారులు పర్యవేక్షిస్తార న్నారు. పాదగయ పుష్కరిణి వద్ద ఎస్డిఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది తోపాటు మత్స్య శాఖ ద్వారా గత ఈతగాళ్ళు అందుబాటులో ఉంటారన్నారు. భక్తులకు ప్రసాద వితరణ జరిపే వారి కోసం ఆయా ప్రాంతాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి బిందు మాధవ్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ నుండి 18 తేదీ వరకు మహా శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా పిఠాపురం, సామర్లకోట కు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పగడ్బంధిగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఫిబ్రవరి 14, 15 తేదీలలో అధిక సంఖ్యలో భక్తుల రద్దీ ఉంటుందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా ప్రస్తుతం ఉన్న సిసి కెమెరాలకు అదనంగా 16 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిఠాపురం పాదగయ వద్ద భక్తుల రద్దీ ను అంచనా వేసేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలను ఈ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. క్యూ లైన్ల క్రమబద్ధీకరణ కోసం ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా డ్రోన్లను కుడా వినియోగిస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన పీఏ సిస్టం ఏర్పాట్లను కుడా చేస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాలో మహా శివరాత్రి సందర్భంగా 3 వేల నుండి 10 వేల వరకు భక్తులు వచ్చే 15 దేవాలయాలను గుర్తించామన్నారు. అక్కడ కుడా భక్తులకు అసౌకర్యాలు కలగుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శివరాత్రి సందర్భంగా ఎటువంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో టి.తిప్పేనాయక్ , తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు

ప్రధాన్ మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా నిర్వహణ

**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

ప్రతి నెల 9, 10 తేదీల్లో నిర్వహించే ప్రధాన్ మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర గ్రామ ప్రాథమిక వైద్యశాలల్లో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ జగన్మోహనరావు, డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ నజ్మా ఆధ్వర్యంలో రక్త పరీక్షలు, రక్తపోటు (బీపీ) తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లా డుతూ, ఈ పరీక్షల ద్వారా రక్తహీనత, అధిక రక్తపోటు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించవచ్చని తెలిపారు. దీంతో తల్లిబిడ్డ ఆరోగ్యం మెరుగుప డుతుందని, సురక్షిత ప్రసవానికి ఈ పరీక్షలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. గర్భిణీ మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు.

## ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చర్యలు




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంతో జరిగేలా సమన్వయం తో పనిచేయాలని అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు. వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యట్నక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై వైరా డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో వైరాలోని వెటర్నరీ హాస్పిటల్ భవనంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని,ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టంచేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ముగిసిన తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. సెక్షన్ 163 బిఎన్ ఎన్ ఎస్ అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రల పరిసరాల్లో గుంపులు గుంపులుగా లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఏసిపి సర్వర్, సిఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.

## ఏకాంబర కుప్పం రైల్వే స్టేషన్ గేట్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.



(జర్నలిస్ట్ ఫైల్) : చిత్తూరు జిల్లా నగిరి: నగిరి ఫిబ్రవరి నగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఏకాంబర కుప్పం రైల్వే స్టేషన్ గేటు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి రైల్వే అధికారులు మరియు రోడ్లు భవనాల శాఖ అధికారులతో గేటు సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు త్వరలోనే గేటు స్థలంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైల్వే మరియు రోడ్డు భవనాల శాఖ అధికారులు స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మండలంలో రేణుక ఎల్లమ్మ 24వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగ ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్) : సిరికొండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక మాత ఎల్లమ్మ 24వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగ మహిళలు బోనాలను ఎత్తుకొని ప్రధాన వీధుల నుండి ఉరేగింపుతో శ్రీ రేణుక మాత ఆలయనికి చేరుకుని అమ్మవారికి బోనలను సమర్పించారు, అనంతరం అమ్మ వారికి కళ్యాణం, నాగేల్లి వంటి పూజ కార్యక్రమలు నిర్వహించరు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొని అనంతరం అన్నదాన కార్యక్రమంలో తీర్థప్రసాదలు స్వీకరించారని ఆలయ కమిటీ వారు తెలిపడంజరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు రాజాగౌడ్, క్యాషియర్ రామగౌడ్, సభ్యులు రాజగణేష్ గౌడ్, రామస్వామి గౌడ్, సిహెచ్ పెద్ద రాజేందర్ గౌడ్, లక్ష్మీ నారయణ గౌడ్, చిన్న రాజేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్ తల్ల రాజాగౌడ్, బోల్గాం శివకుమర్ గౌడ్, హన్మగౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొని ఉత్సవాలు విజయవంతం చేశారు.

## అమెరికాకు మోకరిల్లి భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందన్ని ఉపసంహారించుకోవలి

### సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ డిమాండ్.



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్) : సిరికొండతెలంగాణ చౌరస్తాలో మంగళవారం నాడు సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా భారత్ అమెరిక వాణిజ్య ఒప్పందలను నిరసిస్తు సిరికొండలో ట్రంప్, మోడీల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమెరిక తీవ్రమైన ఒత్తిల్లకు లొంగి, దాసోహం అయిన మోడీలో పాయికరంగ, గుట్టు చప్పుడు కాకుండ అమెరిక అధ్యక్షులు ట్రంప్ తో మన దేశ ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రపంచ పోలీస్ గా వ్యవహారిస్తున్న అమెరికా యుద్దానికి కాలు దువ్వుతు అన్ని దేశలపై పెత్తనానికి పాల్పడుతు తన ఆర్థిక దోపిడీ తిర్చుకుంటుంది అన్నారు. తన యుద్ధ కాంక్షను నెరవేర్చు కోవడనికి, తన ఆయుధలను అమ్ముకోవడనికి ట్రంప్ పూనుకుంటున్నరన్నారు. మౌనంగ ఉన్న మోడీ నిస్సిగ్గుగా ట్రంప్ కు బయపడి దేశ ప్రయోజనలను తాకట్టు పెట్టి అమెరికా అధ్యక్షులు ట్రంప్ తో మన దేశ ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందలు చేసుకున్నడు. అన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల దేశ ప్రయోజనలు తాకట్టు పెట్టరు అన్నారు. చేసుకున్న వాణిజ్య ఒప్పందలను పార్లమెంట్ లో చెప్పకుండ దేశ ప్రజలకు తెలుపకుండ మోడీ దాయడంలో ఆంతర్యం ఏమిటో తెలుపాలన్నరు. దేశ సర్వ బౌమధికరం, పెను ప్రమాదం అన్నరు. ఈ నూతన వాణిజ్య ఒప్పందం దేశ పురోగతికి గొడ్డలి పెట్టు అని, రైతాంగం, కార్మిక వర్గం, అశేష ప్రజనికనికి తీవ్రమైన నష్టం అని ఆయన అన్నరు. అమెరిక ఉత్పత్తులకు జీరో టారిఫ్ అని చెప్పడం అంటే ఇక్కడ దేశవాలి ఉత్పతులు, చిరువ్యాపారులకు నష్టం జరిగే ప్రమాదం ఉంది అన్నారు. ఇప్పటి కైన ప్రధాని మోడీ అమెరికతో చేసుకున్న వాణిజ్య ఒప్పందలను పుణం సమీక్షించుకోని, రద్దు చేసుకువలి. అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ ప్రజాపంథ జిల్లా నాయకులు ఆర్.రమేష్, జి కిషన్, డివిజన్ నాయకులు ఆర్.దామెదర్, బి.బాబన్న, ఎం.లింబాద్రి, బి.కిశోర్, మండల నాయకులు ఇ.రమేష్, ఎస్.కిశోర్, జి.బాల్ రెడ్డి, జి.ఎర్రన్న ఎస్.గంగమల్లు, జి.బాబురావు, ఎల్.గోపి, జి.రాజు, వి.భూమగౌడ్, ఎస్.గంగారం, బి.సర్పంచ్, బి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్స్ రద్దుకై - ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చెయ్యాలని కోరుతూ

## నగిరిలో గోడ పత్రికలు విడుదల చేసిన ఏఐటియుసి నాయకులు

(జర్నలిస్ట్ ఫైల్), చిత్తూరు జిల్లా నగిరి4 : కార్మికులనుకట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలనీ నగిరి లో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య గోడ పత్రిక ఆవిష్కరణ సందర్భంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి అని అన్నారు మంగళవారం నగరిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కారు 29 కార్మిక చట్టాలు రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని దీనివల్ల కార్మిక వర్గం సమ్మె చేసే హక్కుని సంఘం పెట్టుకొని హక్కును కనీస వేతనాలను పని గంటల హక్కుని కోల్పోతుందని అందుకే ఏఐటియుసి కార్మిక వర్గం పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించిందని కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి సమ్మె జయప్రదం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుందని ఆయన అన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్కు సొంత గనులు కేటాయించాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, కొత్త ఉపాధి చట్టం (జీరామ్) రద్దు చేసి 200 రోజులు పని కల్పించి, రూ. 600 వేతనం ఇవ్వాలని, కౌలు రైతులను గుర్తించి అన్నదాత సుఖీభవ రూ. 20 వేలు, పంట రుణాలివ్వాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అంగన్వాడీ, ఆశా, మిడ్డేమీల్, వీఓఏ, ఆర్పీ, సమగ్రశిక్ష, నేషనల్ హెల్త్ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, బిల్డింగ్, ముఠా, ఆటో, గిగ్ వర్కర్స్ మొ॥ అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ కూడిన సమగ్ర చట్టం చేయాలని, విద్యుత్, విత్తనాల సవరణ బిల్లులను, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, సీపీఎస్ రద్దు - పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, టైమ్ స్కేల్ తదితర ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారంకై ఫిబ్రవరి 12 దేశవ్యాప్త జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని నగరి ప్రాంతంలో గల కార్మిక వర్గం రైతు కౌలు రైతుల వ్యవసాయ కార్మికులు మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో నగరి పట్టణ కార్యదర్శి వేలన్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి గ్రీన్ అంబాసిడర్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర నాయకులు సూర్య ప్రభా ఉషారాణి నీరజ హంస ముత్తు యేసు షెరావుదీన్ మస్తాన్ సురేషు తదితరులు పాల్గొన్నరు




## ఖమ్మం జిల్లాను క్రీడా ప్రతిభకు కేంద్రంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### రాష్ట్ర స్థాయిలో జిల్లా గౌరవం పెంచేలా క్రీడాకారుల ప్రదర్శన ఉండాలి
### సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి పోటీలను క్రీడాజ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : సీఎం కప్ 2025-26 రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు ప్రస్తుత సంవత్సరం కనీసం75 మెడల్స్ వచ్చేలా క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్, స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంగళవారం క్రీడా జ్యోతి వెలిగించి, ప్రారంభ సూచకంగా బెలూన్లను గాలిలో ఎగురవేసి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలను గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. పోటీలలో గెలుపొంది, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 44 రకాల క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని, ఇక నుంచి పోటీ మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు. క్రీడాకారులు ప్రతి ఒక్కరు బలంగా విజయం సాధిస్తామని విశ్వాసంతో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, మన వంతు వంద శాతం ప్రయత్నం చేయడం మన బాధ్యతని అన్నారు. క్రీడలలో గెలిచినప్పుడు పొంగి పోవడం, ఓడిపోయి నప్పుడు కృంగి పోవడం చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా క్రీడా స్ఫూర్తి కల్గి ఉండాలని, ఈ స్ఫూర్తి మనకు జీవితకాలంలో చాలా అంశాలలో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాకు రాష్ట్రస్థాయి పోటీలలో 47 మెడల్స్ సాధించారని, ప్రస్తుత సంవత్సరం 75 మెడల్స్ సాధన లక్ష్యంగా క్రీడాకారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలకు ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ బృందాలను పంపే విధంగా క్రీడా కోచ్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్రీడా జెండాను ఎగురవేశారు. ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారిణి చైతన్య జైని, అధికారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.





## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీ ఇవ్వాలి

### కూనవరం సర్వసభ్య సమావేశంలో డిమాండ్

కూనవరం, ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్) : స్థానిక నూతన ఎంపీడీఓ కార్యాలయంలో పాయం రంగమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను లేవనెత్తారు. ముఖ్యంగా పోలవరం నిర్వాసితుల పరిహారం మరియు స్థానిక సమస్యలపై అధికారులను నిలదీశారు.






### నిర్వాసితుల సమస్యలపై గళం

సమావేశంలో పెద్దార్కూర్ సర్పంచ్ మడకం నాగమణి మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడిని ప్రత్యేక యూనిట్‌గా గుర్తించి ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు. పెద్దార్కూర్ గ్రామంలో అర్హులైన సుమారు 100 మందిని ప్రభుత్వ రికార్డుల్లో అనర్హులుగా చూపడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, అసైన్మెంట్ పట్టాలు ఇచ్చినప్పటికీ, లబ్ధిదారులకు ఎంత భూమి కేటాయించారో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

### అనంతరం బొగ్గా రామారావు మాట్లాడుతూ..

బొజ్జరాయిగూడెంలో అర్హులైన 6 గురు వృద్ధులకు ఇప్పటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందలేదు. గ్రామాల నుండి తరలి వెళ్లే సమయానికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ప్యాకేజీ వర్తింపజేయాలి. ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం ఉన్న 'ఫేస్ యాప్' విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే హాజరు తీసుకోవాలి.?గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు ఈ సందర్భంగా పెద్దార్కూర్ పంచాయతీలో మరమ్మత్తుకు గురైన 4 బోర్లకు తక్షణమే మెటీరియల్ మంజూరు చేయాలని కోరారు. పంద్రాజుపల్లి నుండి శ్రీరామ్ పురం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మించాలని సర్పంచ్ అభిరామ్ కోరారు. ముంపునకు గురవుతున్న భూములకు సర్వే నిర్వహించి, గతంలో మినహాయించిన 6 ఎకరాలకు భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు ?కీలకమైన ఆర్ అండ్ ఆర్ అధికారులు ఈ సమావేశానికి రాకపోవడంపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమస్యలపై సమాధానం చెప్పే వారు లేకపోతే సమావేశం నిర్వహించి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.?ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆశీర్వాదం, డిప్యూటీ ఎంపీడీఓ జగన్నాథ రావు, జడ్పీటీసీ గుజ్జా విజయ, ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



## గెలుపు బాటలో బి ఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని సునీత

### అనుభవంతో అభివృద్ధి చేస్తా మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా

వైరా, (జర్నలిస్ట్ ఫైల్) : వైరా మున్సిపాలిటీ 12 వార్డులో పోటీ చేస్తున్న మాదినేని సునీత గెలుపు బాటలో దూసుకు పోతున్నారు. ఈ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి. తనకున్న అనుభవంతో 12 వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మాది నేని సునీత ఎన్నికల ప్రచారం చేశారు. బుధవారం జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఐదో వార్డు కౌన్సిలర్ గా పనిచేసే అనుభవం ఉందని ఓటరుకు తెలిపారు అందువలన అభివృద్ధి తన ఏ జెండా అని ఆచరణ తన కర్తవ్యం అని అందువల్లనే ఎన్నికల్లో 12 వ వార్డులో తనను గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి ప్రచారానికి వెళ్లిన సునీత ఓటర్లను ఆకట్టుకునే రీతిలో ప్రచారం చేశారు మీ కుటుంబ సభ్యురాలిగా మీ ఇంటి ఆడబిడ్డగా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. గెలిపిస్తే కమ్యూనిటీ హాల్ నిర్మాణం మోడల్ లైబ్రరీ ఏర్పాటు సహా రోడ్ల డ్రైనేజీ అభివృద్ధి విద్యుత్కరణ వీధిలైట్లు ఏర్పాటు తాగునీటి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని ప్రచారంలో వివరించారు. కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవంతో ఈ వార్డు కు పాటుపడతానని కావున ఈరోజు జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

## మాజీ ఎంపీ శ్రీ రామ సహాయం సురేందర్ రెడ్డిని కలిసిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ



ఖమ్మం రూరల్ , (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి నివాసంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక చేసిన కార్యక్రమాలను 200 పైగా వేసిన కమిటీల వివరాలను రామాస హాయం సురేందర్ రెడ్డికి వీడియో రూపంలో చూపించారు . కేవలం ఎనిమిది నెలల కాలంలో గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలు వేయడం అనేది చిన్న విషయం కాదని ఈ కమిటీలు త్వరితగతిన రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేయాలని వారి సహాయ సహకారాలు ఏమైనా కావాల్సి వస్తే తప్పకుండా అందిస్తానని రామ సహాయం సురేందర్ రెడ్డి కి తెలియజేశారు. స్వాతంత్రానంతరం ఈ రాష్ట్రంలో ఈ దేశంలో మతపరమైన భావజాలం ఉండేది కాదని నాడు వ్యక్తుల మధ్య రెడ్డి వర్గం రావు వర్గం అని రెండే వర్గాలు ఉండేవని. నేడు కులాలకు మతాలకు విభజన రేఖలు గీయడం బాధాకరమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని వరంగల్ మరిపెడ బంగ్లా పాలేరు నియోజకవర్గం కోదాడ ఖమ్మం నల్గొండ డోర్నకల్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీల వారి ఫోటోలను చూసి ఆ గ్రామాల కమిటీల వారిని చూసి చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది . ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక తిరుమలా పాలెం నేలకొండపల్లి అధ్యక్షులు. సైదా సుభాని లతో మరియు బాల్య మిత్రులతో ఫోన్లో కూడా మాట్లాడి అభినందించడం జరిగింది.

## రాష్ట్రంలో ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న పోరులో ధర్మానిదే అంతిమ విజయం

– ఎం పి వద్దిరాజు రవిచంద్ర




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో ధర్మానికి, అధర్మానికి మధ్య పోరు జరుగుతున్నదని, అంతిమంగా ధర్మమే గెలుస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, చంద్రావతి తదితర ప్రముఖులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు,ఈ 26 నెలల రేవంత్ రెడ్డి పాలన మధ్య ఉన్న తేడాను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు.కేసీఆర్ సుపరిపాలనను, రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలకు బాగా అర్థమైందని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, తిరుగుబాటు,యుద్ధం మొదలైందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. బీఆర్ఎస్ పట్ల ప్రజలలో రోజురోజుకూ ఆదరణ మరింత పెరుగుతున్నదని ఆయన వివరించారు.ఈ ఎన్నికల్లో పోటీ పడుతున్న అభ్యర్థుల గుణగణాలను అంచనా వేసుకుని సేవాభావం ఉన్న మంచి వారిని ఎన్నుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర ప్రజలను కోరారు.కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఇంఛార్జిగా ఉన్న తనకు సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర నాయకులు, ప్రముఖులు,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషుల ఎంపీ వద్దిరాజు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధులకు జ్ఞాపికలు ప్రదానం చేసిన ములుగు జిల్లా అధికారులు



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఆసియాలో అతి పెద్దదైన మేడారం మహాజాతర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ములుగు జిల్లా అధికారులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ లకు జ్ఞాపికలు ప్రదానం చేశారు.ములుగు జిల్లా అధికార యంత్రాంగం తరపున కలెక్టరేట్ సిబ్బంది ఖమ్మంలో మంగళవారం ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ మధులను మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికలు ప్రదానం చేసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సంకల్పబలమే విజయాలకు కేంద్రకం

### జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబర్చిన ప్రియదర్శిని విద్యార్థినులు

ఖమ్మం రూరల్, (జర్నలిస్ట్ ఫైల్) : అభినందన సభలో ప్రశంసించిన చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్,అకడమిక్ డైరక్టర్ అట్లూరి వెంకటరమణ. జేఎన్టీయూహెచ్ సోమవారం విడుదల చేసిన తృతీయ సంవత్సర మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ప్రియదర్శినికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈసీఈ విభాగానికి చెందిన ఎ.శ్రీజ 9.7, యం.భార్గవి 9.7 కె.శ్రీ లక్ష్మి 9.0 జి.పి.ఏ సాధించారు సి ఎస్ ఎం విభాగానికి చెందిన యం.సాయి ప్రవీణ 8.9 ఆర్.యమున 8.7, యస్.రాజేశ్వరి 8.7 జిపిఏ; ఏఐడీ విభాగానికి చెందిన కె.తేజస్విని 8.85,యం.డి నదీరా 8.55 జీపీఏ; సాధించారు.

సి యస్ ఇ విభాగానికి చెందిన విద్యార్థినులు

కె.మైత్రి 8.85 మీ,జి.అనన్య 8.75 జీపీఏ;

లను సాధించారు. జె.యన్.టి.యు పరిధిలో గొప్ప ఫలితాలను సాధించిన విద్యార్థులను చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు




విద్యతోపాటు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవాలని మనకు ఉన్న అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకుంటు ప్రగతి బాట వైపు ప్రయాణిస్తూ తల్లిదండ్రులకు, సంస్థకు, మాతృభూమికి మంచి పేరు తేవాలని చెప్పారు. . కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్య విషయానికొస్తే విద్యార్థులు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడంలో అధ్యాపకులు నిరంతరం విద్యార్థులకు కావలసిన వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతో చాలామంది విశ్వవిద్యాలయ పరీక్షలలో అత్యున్నత ర్యాంకులు సాధించారని, అదేవిధంగా బహుళ జాతి కంపెనీలలో నియమింపబడ్డారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇష్టపడి చదివితే అనుకున్న గమ్యాలను చేరుకోవడం చాలా సులువుగా అవుతుందని తెలిపారు.మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగినట్లుగా నడుచుకుని నైతిక విలువలతో మంచి పౌరులుగా




బాధ్యతగా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందినవివిధవిభాగాధిపతులు డి.రమేష్,డా.యం.వి.ఆర్,ఐ. నరసింహారావు, ఐ.అనిత ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తల గౌరవాన్ని కాపాడే పార్టీ టీడీపీ

### టీడీపీ జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి కేపీ సారథి జగన్ కుటిల రాజకీయాలపై ఫైర్.. తిరుపతి లడ్డూ కల్తీ కాలేదని నిరూపించే దమ్ము పేర్ని నానికి ఉందా..? నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్న సారథి

పామర్రు (నిమ్మకూరు), ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్) : కార్యకర్తల గౌరవాన్ని కాపాడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు స్వగ్రామమైన పామర్రు మండలం



నిమ్మకూరులో జరిగిన టీడీపీ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభకు హాజరైన వేలాది మంది టీడీపీ కార్యకర్తలనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. జగన్ మోహన్ రెడ్డి సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని లెక్క చేయకుండా ప్రజల్లో కార్యకర్తలు గౌరవంగా తిరగాలన్న ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని, పెట్టుబడులను అడ్డుకునే విధంగా జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అత్యంత నీచ ప్రవృత్తితో జగన్ వ్యవహరిస్తున్నాడని నిప్పులు చెరిగారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించే అవకాశం ప్రజలు ఇస్తే అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే కాకుండా వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుపతి లడ్డూని కల్తీ మయం చేసిన దుర్మార్గుడు జగన్ అని ధ్వజమెత్తారు. ఏడుకొండల వెంకన్న స్వామి సమక్షంలో మహాపాపానికి ఒడిగట్టారన్నారు. సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎక్కడ క్లీన్ చిట్ ఇచ్చిందో చెప్పడానికి పేర్ని నాని సిద్ధంగా ఉన్నాడా..? అని ప్రశ్నించారు. ఈ విషయంలో పేర్ని నానితో చర్చకు తాను సిద్ధమన్నారు. మచిలీపట్నం



కోనేరుసెంటర్ వస్తాడో..? విజయవాడ బెంజ్ సర్కిల్ వస్తాడో పేర్ని నాని చెప్పాలన్నారు. సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని వైసీపీ నేతలు రుజువు చేస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మ మాట్లాడుతూ పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాటల తూటాలు పేల్చారు. కల్తీకి కేరాఫ్ అడ్రస్ జగన్ అంటూ విమర్శించారు. ఓ పక్క సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, మరో పక్క రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం తీసుకువెళుతుంటే జగన్ మాత్రం కుటిల రాజకీయాలతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్రంలో అశాంతిని నేలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నాడంటూ సవితమ్మ జగన్ పై ధ్వజమెత్తారు. రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. జగన్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టడంలో కార్యకర్తలు ముందుండాలన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ నేతలు పని చేస్తున్నారన్నారు. ఈ చర్యలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ఇంటింటికి తెలియజేసి 2019 ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో క్లీన్ స్వీప్ చేశామో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 100% స్ట్రైక్ రేట్ సాధించాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని, దీన్ని కూటమి శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. గురుమూర్తి నాయకత్వంలోని టీడీపీ జిల్లా కార్యవర్గంపై బృహత్తరమైన బాధ్యతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించారన్నారు. జగన్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టడంతోపాటు పార్టీని నమ్ముకున్న కార్యకర్తల సంక్షేమానికి గురుమూర్తి పని చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న గురుమూర్తి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలన్నారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన గురుమూర్తి లాంటి ధీశాలికి టీడీపీ జిల్లా పగ్గాలు అప్పగించడం హర్షనీయమన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని గురుమూర్తికి సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలోనూ ముందుండాలన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ జగన్ పాలనలో వినాశనమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పురోభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. తలసరి ఆదాయం పెంచే విధంగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువస్తున్నారన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ విధ్వంస పాలన వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏ పక్క అభివృద్ధి కార్యక్రమాలతోపాటు మరో పక్క సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు.



ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని జగన్ తన పార్టీ నాయకులతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను తీసుకొస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ నేతల అవినీతి, అక్రమాలు ఒకొక్కటిగా బయపడుతుండటంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లు ఇచ్చి ప్రజలు చీకొట్టినా వైసీపీ నేతల బుద్ధి



మారడం లేదన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ జగన్ లాంటి దుర్మార్గుడిని తాను ఎప్పుడూ చూడలేదన్నారు. జగన్ కు తాను అన్నం పెడితే నాకు సున్నం పెట్టాడని విమర్శించారు. చివరిగా మాట్లాడిన ఎన్టీ రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ టీడీపీ జిల్లా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తన తండ్రి స్వగ్రామం నిమ్మకూరులో ప్రమాణస్వీకారం చేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగోడు ఎక్కడ ఉంటే అక్కడ తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. కార్యకర్తల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# కల్తీకి కేరాఫ్ జగన్ అంటూ నిప్పులు చెరిగిన మంత్రి సవిత

### టీడీపీ జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర, కేపీ సారథి జగన్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన మంత్రులు

పామర్రు (నిమ్మకూరు), ఫిబ్రవరి 11 (జర్నలిస్ట్ ఫైల్) : కల్తీకి కేరఫ్ అడ్రెస్ పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాటల తూటాలు పేల్చారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు స్వగ్రామమైన పామర్రు మండలం నిమ్మకూరులో జరిగిన టీడీపీ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభకు హాజరైన వేలాది మంది టీడీపీ కార్యకర్తలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. జగన్ పై మాటల తూటాలతో రెచ్చిపోయారు. ఓ పక్క సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, మరో పక్క రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం తీసుకువెళుతుంటే జగన్ మాత్రం కుటిల రాజకీయాలతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్రంలో అశాంతిని నేలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నాడంటూ సవితమ్మ జగన్ పై ధ్వజమెత్తారు. రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. జగన్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టడంలో కార్యకర్తలు ముందుండాలన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ నేతలు పని చేస్తున్నారన్నారు. ఈ చర్యలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ఇంటింటికి తెలియజేసి 2019 ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో క్లీన్ స్వీప్ చేశామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని, దీన్ని కూటమి శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. గురుమూర్తి నాయకత్వంలోని టీడీపీ జిల్లా కార్యవర్గంపై బృహత్తరమైన బాధ్యతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించారన్నారు. జగన్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టడంతోపాటు పార్టీని నమ్ముకున్న కార్యకర్తల సంక్షేమానికి గురుమూర్తి పని చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న గురుమూర్తి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలన్నారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన గురుమూర్తి లాంటి ధీశాలికి టీడీపీ జిల్లా పగ్గాలు అప్పగించడం హర్షనీయమన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని గురుమూర్తికి సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలోనూ ముందుండాలన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ జగన్ పాలనలో వినాశనమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పురోభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. తలసరి ఆదాయం పెంచే విధంగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువస్తున్నారన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ విధ్వంస పాలన వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏ పక్క అభివృద్ధి కార్యక్రమాలతోపాటు మరో పక్క సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అన్ని విధాలా





అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని జగన్ తన పార్టీ నాయకులతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను తీసుకొస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ నేతల అవినీతి, అక్రమాలు ఒకొక్కటిగా బయపడుతుండటంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లు ఇచ్చి ప్రజలు చీకొట్టినా వైసీపీ నేతల బుద్ధి మారడం లేదన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ జగన్ లాంటి దుర్మార్గుడిని తాను ఎప్పుడూ చూడలేదన్నారు. జగన్ కు తాను అన్నం పెడితే నాకు సున్నం పెట్టాడని విమర్శించారు. చివరిగా మాట్లాడిన ఎన్టీ రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ టీడీపీ జిల్లా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తన తండ్రి స్వగ్రామం నిమ్మకూరులో ప్రమాణస్వీకారం చేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగోడు ఎక్కడ ఉంటే అక్కడ తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. కార్యకర్తల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే పుట్టా



**మైదుకూరు(జర్నలిస్ట్ ఫైల్):** అసెంబ్లీ ఆవరణలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్ ని కడప ఫారెస్ట్ డివిజన్ లో విలీనం చేయకుండా ప్రస్తుతం ఉన్న విధంగానే కొనసాగించాలని డిప్యూటీ సీఎం కు వినతి పత్రం అందజేయటం జరిగింది. భౌగోళిక విస్తీర్ణం, వన్యప్రాణుల సంరక్షణ, మొక్కల పెంపకం మరియు పరిపాలన సౌలభ్యం దృష్ట్యా ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్ ని అలాగే కొనసాగించటం వలన రైతులకు మరియు అటవీ సంబంధిత విభాగాలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని తెలపటం జరిగింది. ఈ విషయం మీద సానుకూలంగా స్పందించి ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్ ని యధాస్థితిలో కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకొనేందుకు, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇవ్వటం జరిగింది.

## చేనేతల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



- డయింగ్ అద్దకం శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో నందం అబద్దయ్య

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** చేనేతను అన్ని విధాలుగా ఆదుకోవడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. బుధవారం ఉదయం మంగళగిరి రాజీవ్ గృహ కల్పరోడ్ లోని రజక కమ్యూనిటీ హాల్ నందు డయింగ్ అద్దకం శిక్షణ శిబిరాన్ని నందం అబద్దయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చేనేతల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు అధ్యక్షత వహించారు. విజయవాడ వీవర్స్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ సాహూ మాట్లాడుతూ విజయవాడ చేనేత సేవా కేంద్రం ద్వారా కార్మిక కుటుంబాల లోని చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు రెండు లక్షల వరకు రుణాలను అందించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. శిక్షణా శిబిరం 15 రోజులు పాటు కొనసాగుతుందని 20 మంది చేనేత కార్మికులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని వారికి రోజుకి 300 రూపాయలు వారికి స్టైఫండ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సాయి ప్రసాద్, వీవర్ సర్వీస్ సెంటర్ సూపర్నెంట్ సబ్బ ఢిల్లీ బాబు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వంగర లక్ష్మయ్య, వంగర హనుమాన్, పట్టణ బిజెపి అధ్యక్షులు నాగేశ్వరరావు, పొట్లబోతుని లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ పరిశోధకుడికి పీహెచ్‌డీ పట్టా



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్‌లో పరిశోధన చేస్తున్న గోపిశెట్టి యలమంద బాబుకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసిందని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇన్నోవేటివ్ వెయిటింగ్ అండ్ ర్యాంకింగ్ మెథడ్స్ ఫర్ మల్టీ-క్రైటీరియా డెసిషన్ మేకింగ్ యూజింగ్ స్టాటిస్టికల్ టెక్నిక్స్ టు ఎన్‌హాన్స్ డెసిషన్ మేకింగ్" అనే అంశంపై గోపిశెట్టి యలమంద బాబు పరిశోధన చేపట్టారని తెలిపారు. ఈ పరిశోధన బహుళ ప్రమాణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో గణాంక పద్ధతుల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా మార్చే దిశగా కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశోధనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. హనుమంత్ రావు గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. అకడమిక్ పరిశోధనలో నాణ్యత, వినూత్న ఆలోచనలు, విశ్లేషణాత్మక దృక్పథం కలయికతో ఈ పరిశోధన సాగిందని వైస్ చాన్సలర్ ప్రశంసించారు. డాక్టరేట్ పట్టా సాధించిన గోపిశెట్టి యలమంద బాబును విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## హజ్ యాత్రికులకు ప్రత్యేక వ్యాక్సినేషన్ : ఎమ్మెల్యే నసీర్

- యాత్రికుల కోసం అన్ని సదుపాయాలు కల్పించాం
- నేడు కూడా వ్యాక్సినేషన్ కొనసాగింపు
- సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** హజ్ యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. హజ్ యాత్రికుల కోసం బుధవారం స్థానిక గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో వ్యాక్సిలేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోసం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. వ్యాక్సినేషన్ ద్వారా యాత్రికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం గురువారం కూడా నిర్వహిస్తామని ఇంకా ఎవరైనా వ్యాక్సినేషన్ చేయించుకొని వారు ఉంటే సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. భద్రత రవాణా సదుపాయాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై అల్లహ్ కృప ఉండాలని ఆకాంక్షించారు. హజ్ యాత్రికుల కోసం రాబోయే సంవత్సరం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ప్రయాణ సౌకర్యాలు కల్పించబోతున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, సభ్యులు జిజిహెచ్ సూపరింటెండెంట్ యశస్వీ రమణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జగన్ పాలనే జంగిల్ రాజ్యం

- పట్టణ టిడిపి అధ్యక్షులు కుద్దూస్



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** బడ్జెట్ సమావేశాల్లో జగన్మోహనరెడ్డి కూటమి పాలనను జంగిల్ రాజ్యం అంటూ చేసిన వ్యాఖ్యలపై పట్టణ టిడిపి అధ్యక్షులు మహ్మద్ కుద్దూస్ తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కుద్దూస్ మాట్లాడుతు బడ్జెట్ సమావేశాలకు హాజరైన , పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహనరెడ్డి, అసెంబ్లీలో అనుసరించిన విధానాలను, జగన్ వ్యాఖ్యలను, కుద్దూస్ ప్రస్తావిస్తు, వాస్తవ పరిస్థితులను వివరించారు. ప్రతిపక్షహోదా కోరడంలో, ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించారు. జంగిల్ రాజ్యం అని జగన్ వ్యాఖ్యానించడాని, ప్రస్తావిస్తు, జంగిల్ రాజ్యం, జగన్ పాలనలోనే ప్రజలు చూసారని, పలు అంశాలను ప్రస్తావించారు. ప్రతిపక్ష నేతగా, సమర్ధుడైన పాలకుడుగా, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్ధతను కుద్దూస్ వివరించారు. 40శాతం ఓట్లు తమకు ఉన్నాయనే జగన్, వారికోసమైనా అసెంబ్లీ సమావేశాల్లో గళం విప్పాలని, అలా కాకుండా బడ్జెట్ సమావేశాల్లో పూర్తి సమయం అసెంబ్లీలో ఉండటానికి కేటాయించకుండా, అర్ధంతరంగా వెళ్ళారని ఎద్దేవచేశారు. ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ అని చెప్పుకునే జగన్మోహన రెడ్డి, లాస్ట్ బెంచ్ కి చేరడంతొ, పరిస్థితి పద్దతి తప్పుతోందని విమర్శించారు.

పద్మశాలీయ కార్పోరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ మాట్లాడుతు జగన్ అసెంబ్లీకి వస్తె, టిడిపి టెంక్షన్ అని సాక్షి మీడియాలో చెప్పడం హాస్యాస్పదం అన్నారు. గతంలో చేసిన పాపాలు, దోషాలు కప్పిపుచ్చుకునే ప్రయత్నంలొ, జగన్ టెన్షన్ పడుతున్నాడని ఆరోపించారు. డాక్టర్ శేషగిరిరావు మాట్లాడుతు అసెంబ్లీలొ ప్రతిపక్ష హోదాకు ఓ అర్హత ఉంటుందని, ఆ అర్హత ప్రజలే జగన్ కు ఇవ్వలేదన్నారు. మీడియా సమావేశంలొ మండల పార్టీ అధ్యక్షులు నల్లిబోయిన నాగేశ్వర్రావు, పౌరసరఫరాల కార్పోరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్ వర్ధన్, మల్లవరపు విజయ్, కుదరవల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దళిత యువకుల హత్యపై విచారణ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం ఏమిటి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బండి జకరయ్య



**బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్) :** ఈనెల 5వ తేదీన ఇద్దరి యువకులు చనిపోతే కేసును చేదించడంలో పోలీసుల నిర్లక్ష్యం ఏమిటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దుల్లపల్లి బాలు మండిపడ్డారు. మఠం మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ ముక్కు పచ్చలారని ఇద్దరు మాదిగ కులానికి చెందిన యువకులు మృతిచెందితే పాలకవర్గం గానీ ప్రతిపక్ష పార్టీ గాని ఆ కుటుంబాన్ని సందర్శించిన పాపన పోలేదు. సొంత మండలంలో ఇద్దరు దళిత యువకులు చనిపోతే మైదుకూరు శాసనసభ్యులు కనీసం స్పందించడం లేదు. ఇద్దరు దళిత యువకులు చనిపోతే పాలక ప్రతిపక్ష పార్టీలు పట్టించుకోకుండా పోవడంలో ఆంతర్యం ఏమిటి. దళితులు ఎస్సిలు కేవలం ఎన్నికలప్పుడు ఓట్లకు మాత్రమే వారు అవసరమా అని అయన మండిపడ్డారు. యువకులు చనిపోయి ఐదు రోజులవుతున్న ఇంతవరకు న్యాయ నిర్ధారణ స్థానిక అధికారులు రాజకీయ నాయకులు కనీసం మృతుల కుటుంబాలను పరామర్శించకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని అయన ప్రశ్నించారు. రెండు రోజుల్లో యువకుల మృతిపై సమగ్ర సమాచారం తెలపకపోతే రాజకీయ పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నా ఆందోళనలు చేస్తామని అయన హేచ్చరించారు. బ్రహ్మంగారి మఠం మండలంలో అత్యధిక ఓటర్లు అత్యధిక జనాభా కలిగినా కులంపై అంత వివక్షెందుకు తక్షణమే డీఎస్పీ స్థాయి అధికారులతో సమగ్రమైన దర్యాప్తు చేసి హత్య లేక ఆత్మహత్య అని నిర్ధారణ చేయాలని హత్య జరిగింది హత్యే అని నిర్ధారణ అయితే నిందుతులను కఠినంగా శిక్షించి భవిష్యత్ లో ఇలాంటి ఘటనను పునరావృతం కాకుండా అధికారులు పోలీసులు చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేసారు. కేసును నీరు గార్చాలని ప్రయత్నిస్తే ఎంత పెద్ద అధికారులైన ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి చర్యలు తీసుకునేవరకు పోరాటాలు ఉదృతం చేస్తామని అయన హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బండి జకరయ్య సిపిఐ మండల కార్యదర్శి పెద్దపల్లి ప్రభాకర్ మృతుల తల్లిదండ్రులు బంధువులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ఏర్పాట్లు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని శివాలయాల్లో భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా దేవదాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖలను సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి జిల్లాలోని శివాలయాల వద్ద మహాశివరాత్రి పర్వదినం ఏర్పాట్లు పై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేబ్రోలు లోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం, పెదకాకాని లోని శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర స్వామి దేవస్థానంతో పాటు అన్ని శివాలయాల వద్ద గత సంవత్సరం శివరాత్రి పర్వదినం రోజు వచ్చిన భక్తుల సంఖ్యకి రెండింతల అదనంగా అంచనాలతో అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చేయాలన్నారు. భక్తుల భద్రత, రక్షణే ప్రాధాన్యత గా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ శాఖ సూచన మేరకు భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు, భారీకేడ్లు, సీసీ కెమెరాలు, దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్ల వద్ద నీడ కోసం ఏర్పాటు చేయాలని, క్రౌడ్ మేనేజ్మెంట్ ప్రణాళికలు రూపొందించాలన్నారు. భక్తులకు అవసరమైన సురక్షితమైన తాగునీటి ఏర్పాట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రసాదాలను పరీక్షించిన తరువాత మాత్రమే భక్తులకు పంపిణీ చేయాలని సూచించారు. సూచిక బోర్డులతో పాటు, నిరంతరం భక్తులకు సూచనలు అందించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను , సీసీటీవీ కెమెరాలు మానిటరింగ్ కు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్, అగ్నిమాపక శాఖ మార్గదర్శకాల ప్రకారం అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని, సంబందిత శాఖల అధికారులతో తనిఖీలు చేయించి సర్టిఫై చేయించాలన్నారు. దేవాలయాల వద్ద నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు సిబ్బందిని నియమించుకోవాలని, భక్తుల రద్దీకి అనుగుణంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా వీవీఐపీ దర్శనాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. రథోత్సవాలు నిర్వహించే దేవాలయ అధికారులు ఆర్ అండ్ బీ, విద్యుత్, పోలీస్, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పర్వదినం రోజు స్థానిక మండల మెజిస్ట్రేట్ లైన తహశీల్దార్లు, పోలీస్ అధికారులు దేవాలయాలు వద్ద అందుబాటులో ఉంటూ అన్ని ఏర్పాట్లును పర్యవేక్షించాలన్నారు. ఎక్కడా ఎటువంటి తోపులాటలు, తొక్కిసలాటలు, భక్తులను భయభ్రాంతులు చేసే సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, తెనాలి ఇంచార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, దేవాదాయశాఖ ఏసీ మాధవి పాల్గొన్నారు.

## శ్రీవారాహీ అమ్మవారి సన్నిధానంలో ప్రారంభమైన కోటి కుంకుమార్చనలు



- శ్రీప్రజ్ఞానందసరస్వతిస్వామి

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) :** లోక కల్యాణార్ధం శ్రీ వారాహీ అమ్మవారికి ప్రీతిగా సువాశినీలు భక్తిమీర కోటికుంకుమార్చనకు హాజరుకాగా శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి కుంకుమార్చన పూజలకు అంకురార్పణ చేయగా, అమరావతి సిద్ధాంతి డాక్టర్ మాచిరాజు వేణుగోపాల్ శ్రీ వారాహీ అమ్మవారి వైభవాన్ని వివరించారు.

కొల్లిపర మండలం కుంచవరం గ్రామంలోని పోస్ట్ స్వఛ్ఛంద సంస్థ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వారాహీ అమ్మవారి సన్నిధానంలో బుధవారం లోక కల్యాణార్ధం కోటికుంకుమార్చన పూజలలో విశేషంగా, వందమంది దంపతులు పాల్గొని కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమ ప్రాధాన్యతను, పెనుగొండ శ్రీవాసవీ పీఠం, పీఠాధిపతులు శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి భక్తులకువివరించారు. అమరావతి సిద్ధాంతి డాక్టర్ మాచిరాజు వేణుగోపాల్ ను, ఆలయం తరపున సత్కరించారు. వరుసగా ఆదివారం వరకు నిర్వహించే కోటికుంకుమార్చన పూజలకు ప్రారంభ కార్యక్రమంలొ పరిసర గ్రామ భక్తులతొపాటు, తెనాలి, గుంటూరు, విజయవాడ ప్రాంతాల నుండి మహిళాభక్తులు హాజరై, కుంకుమార్చన పూజలు చేశారు.

కార్తక్రమంలొ నంబూరు వెంకటకృష్ణమూర్తి, రావూరి సుబ్బారావు, గోపురామకృష్ణ, ముద్దాబత్తుని రమణయ్య, ఆలయ నిర్వాహకులు తన్నీరు శ్రీనివాసబాబు, నాగమల్లీశ్వరి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. పుజల అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

## మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ):** మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు బుధవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు.

77వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కుట్టు మిషన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి మహిళ కుట్టులో వృత్తినైపుణ్యం పెంచుకుంటే మరింత ఉపాధి పొందవచ్చన్నారు. మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి, వింజమూరి ఆషాబాల, మంగళగిరి నియోజకవర్గం తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు రావుల శిరీష రెడ్డి, అంగన్వాడి సెల్ నియోజకవర్గ కమిటీ సభ్యులు టి శివకోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థకు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు వెంటనే చెల్లించాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన సర్వీస్ చార్జీల బకాయిలు చెల్లించాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు.

బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల అధికారులతో సర్వీస్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక సమావేశం అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సౌత్ సెంట్రల్ రైల్వే, పోస్టల్, సెంట్రల్ ఎక్సైజ్, ఇన్కంటాక్స్, మిలటరీ, నెహ్రూ యువ కేంద్రం, స్పైసెస్ బోర్డ్, సిటిఆర్ఐ స్టేషన్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు 146 అసెస్మెంట్ల ద్వారా షుమారు రూ. 37 కోట్లు సర్వీస్ చార్జీలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బకాయిల చెల్లింపుల సమన్వయం కోసం జిఎంసి డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులను డిపార్ట్మెంట్ల వారీగా కేటాయించాలని అదనపు కమిషనర్ కి తెలిపారు. ఆయా సంస్థలకు ఇప్పటికే డిమాండ్ నోటీసులు ఇచ్చామని, అందులో ఏమైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అవసరమైన వాటిని రీ అసెస్ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ , సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం వాట్సాప్ గవర్నెన్స్ , సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఈ సదస్సులు నిర్వహిస్తామని - ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ బుధవారం విజయవాడ కార్యాలయంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నారా లోకేష్ విన్నూత్న ఆలోచనతో భారత దేశంలోనే తొలిసారిగా ప్రజలకు వాట్సాప్ లోనే 920o ప్రభుత్వ సేవలు. అందుబాటులోకి తెచ్చారన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు విజన్ తో భారతదేశం లోనే బెస్ట్ సైబర్ సెక్యూరిటీ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్ మన్నవ తెలిపారు. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఆధ్వర్యంలో గుంటూరు జరిగిన వాట్సాప్ గవర్నెన్స్ , సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు కి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, టెక్నాలజీతో పాలనను నేరుగా మీ మొబైల్‌కే చేర్చారు. ఈ సేవలను పొందడం అత్యంత సులభం. ప్రజలు తమ మొబైల్‌లో 95523 00009 నంబర్‌ను సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో హాయ్‌ఞ' అని మెసేజ్ పంపాలి. వెంటనే వచ్చే రిప్లైలో తమకు నచ్చిన భాషను (తెలుగు/ఇంగ్లీష్ మరియు ఇతర భాషాలు) ఎంచుకోవడం ద్వారా కేవలం నిమిషాల వ్యవధిలోనే 900 పైగా ప్రభుత్వ సేవలను తమ అరచేతిలోకి పొందవచ్చని మన్నవ మోహన కృష్ణ తెలిపారు. మన మిత్ర లో కీలక సేవలు - ఒకే చోట విద్యార్థులకు హాల్ టికెట్లు, ఫలితాలు, 'తల్లికి వందనం' అప్‌డేట్స్ మన మిత్ర యాప్ ద్వారానే డౌన్లోడ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. భక్తి: తిరుమల సహా ప్రధాన ఆలయాల దర్శనం, వసతి బుకింగ్స్ చేసుకోవచ్చు. రవాణా: డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఆర్టీసీ టికెట్లు బుక్ చేసుకోవచ్చు. పౌర సేవలు: రేషన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పెన్షన్ అప్లై చేసుకోవచ్చనీ సూచించారు . రైతు ఆరోగ్యం : 'అన్నదాత సుఖీభవ' సమాచారం, ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తోందన్నారు. అంతేకాకుండా భూమి పాస్‌బుక్ వివరాలు, కరెంట్ బిల్లుల చెలించవచ్చన్నారు.

ఒక్క మెసేజ్‌తో పారదర్శక పాలన వివరాలు తెలుసుకునేలా మంత్రి నారా లోకేష్ విన్నూత్నమైన ఆలోచనతో ఏపీ డిజిటల్ విప్లవంలో మరో ముందడుగు పడేటట్లు చేశారన్నారు.

**సైబర్ భద్రత - మీ రక్షణ మీ చేతుల్లో!**

సైబర్ సెక్యూరిటీ గురించి మన్నవ మాట్లాడుతూ ప్రభుత్వ విభాగాలకు మరింత సమర్ధవంతమైన సైబర్ సెక్యూరిటీ సేవలను అందించడమే లక్ష్యంగా నాడు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ సైబర్ సెక్యూరిటీ ఆపరేషనల్ సెంటర్ ను స్థాపించారు. అత్యాధునిక టెక్నాలజీ తో ఇది భారతదేశం లోనే బెస్ట్ సైబర్ సెక్యూరిటీ మానిటరింగ్ సెంటర్ గా పేరు పొందిందన్నారు. ప్రతి యేటా నిర్వహించి సైబర్ సెక్యూరిటీ లో ఇంటర్న్‌షిప్స్ ఇస్తూ రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ నిపుణుల ను తయారుచెయ్యటం లో ఏపీటిఎస్ కీలకపాత్ర పోషిస్తోంది, ఎంపిక అయిన ప్రతి ఇంటర్మ్ కి ట్రైనింగ్ తోపాటు ప్రతి నెలారూ 10 వేలు స్టైఫండ్ కూడా ఇస్తున్నా మనీ మన్నవ తెలిపారు

**ఏపీకే ఫైల్స్ వద్దు:** గూగుల్ ప్లే స్టోర్ వెలుపల లభించే ఫైల్స్ వాడకండి; ఇవి మీ ఫోన్లో ఉన్న డేటాను హ్యాకర్లకు ఇస్తాయి. ముఖ్యంగా యువత ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వంటి విషవలయాలకు దూరంగా ఉండాలని మోహన కృష్ణ సూచించారు. మొదలైన వాటి విషయాల్లో జాగ్రత్తగా వుండాలనీ సూచించారు. లోన్ యాప్స్ వేధింపులు: వేధింపులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులకు లేదా పోలీసులకు తెలపాలని విద్యార్థులకు చెప్పారు. జాబ్ స్కామ్స్: "వీడియో లైక్ చేస్తే డబ్బులు" అనే మెసేజ్‌లు నూటికి నూరు శాతం అబద్ధం. పబ్లిక్ వైఫై: రైల్వే స్టేషన్లు, కేఫ్‌లలో దొరికే ఉచిత వైఫై ద్వారా బ్యాంకింగ్ పనులు చేయొద్దని తెలియజేసారు. అపరిచిత లింకులు: లాటరీ లేదా అకౌంట్ బ్లాక్ పేరుతో వచ్చే లింకులను అస్సలు క్లిక్ చేయకండి.

**ఏపీ టీఎస్ భద్రత:** మీ వ్యక్తిగత డేటా రక్షణలో నిరంతరం నిఘా ఉంచుతూ హ్యాకర్లను అడ్డుకుంటోంది. ఆన్‌లైన్ మోసగాళ్ల చేతిలో డబ్బులు పోగొట్టుకున్నా లేదా సైబర్ వేధింపులకు గురైనా, మీరు చేయవలసిన మొదటి మరియు అతి ముఖ్యమైన పని 1930 నంబర్‌కు కాల్ చేయాలని ఏపీ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ గ కోరారు. ఏపీ టీఎస్ ప్రతినిధులు శ్రీనివాస్ , దినేష్ మదన్ రాజ్ సైబర్ సెక్యూరిటీ, వాట్సాప్ గవర్నన్స్ గురించి సవివరంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్విఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కొల్లా శ్రీనివాస్ , డైరెక్టర్స్ శ్రీనివాస్ రావు , కొమ్మినేని రవీంద్ర , భారీగా విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్కులేషన్ మేనేజర్
76 61 80 59 68

## సచివాలయ ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై మంత్రి లోకేష్‌కు వినతి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం నూతన అధ్యక్షుడు జి. రామకృష్ణ ఆధ్వర్యంలో సంఘ నాయకులు మంగళవారం మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఉద్యోగులకు ఎదురవుతున్న ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి దశలవారీగా చర్యలు తీసుకుంటామని, వివిధ శాఖాధిపతులతో సమన్వయం చేసి నిర్ణయాలు చేపడతామని మంత్రి తెలిపారు. అలాగే సచివాలయ, అసెంబ్లీ ఉద్యోగులకు 2019లో జారీ చేసిన జీవోల మేరకు ప్రజా రాజధాని అమరావతిలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని సంఘ నాయకులు ప్రత్యేకంగా కోరారు. ఈ అంశాన్ని సంబంధిత శాఖలతో చర్చిస్తానని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ నాపా ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్, లక్ష్మణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు-ఉపాధ్యాయుల సంక్షేమానికి సమగ్ర విధానాలు కావాలి

○ నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఉద్యోగుల సంక్షేమం బలోపేతం అయితేనే పరిపాలనా వ్యవస్థ బలోపేతం అవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని సంఘం పేర్కొంది. ఈ మేరకు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించినట్లు సంఘం అధ్యక్షుడు కరణం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు తెలిపారు.

ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని రాష్ట్ర బాధ్యతగా పరిగణిస్తూ బలమైన సామాజిక భద్రతా వ్యవస్థలను అమలు చేస్తున్నాయని వారు వివరించారు. జర్మనీ, నార్వేలో ఉచిత ఉన్నత విద్య, సౌదీ అరేబియాలో ఉచిత వైద్యం, గృహ సౌకర్యాలు, ఉచిత విద్య, జపాన్, దక్షిణ కొరియాలో ఉద్యోగుల గృహ పథకాలు, విద్యా రాయితీలు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు.

30 సంవత్సరాల ప్రజాసేవకు గుర్తింపుగా ఉచిత నివాసయోగ్య స్థలాల కేటాయింపు, గృహ నిర్మాణానికి తక్కువ వడ్డీ రుణాలు, ఉద్యోగుల పిల్లలకు పీజీ వరకు ఉచిత విద్య, విదేశీ ఉన్నత విద్యకు అర్హులైన వారికి ఆర్థిక సహాయం, ఉద్యోగులు-కుటుంబాలకు యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలు చేయాలని సంఘం డిమాండ్ చేసింది. ఉద్యోగుల సంక్షేమం ఖర్చు కాదని, రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడిగా భావించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

## సచివాలయ ఉద్యోగుల మరణాలపై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించాలి



**మంగళాపురం (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రవ్యాప్తంగా రెండు సంవత్సరాలుగా వివిధ కారణాలతో పలువురు సచివాలయ ఉద్యోగుల ఆకస్మిక మరణాలపై ప్రభుత్వం విచారణ కమిటీ నియమించి కారణాలు తెలుసుకొని నివారణా చర్యలు చేపట్టాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. పనిఒత్తిడి కారణంగా ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మరణించిన మోపిదేవి సచివాలయ ఉద్యోగిని దాసి సబిత కుటుంబ సభ్యులను మంగళాపురంలో సురేష్ బాబు కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా దాదాపు 100 మందికి పైగా సచివాలయ ఉద్యోగులు మరణించగా ఎక్కువ శాతం పనిఒత్తిడి కారణాలతో మరణించినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. సచివాలయ ఉద్యోగుల వరుస మరణాలు ఆందోళనను కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రతిపనికీ సమయాన్ని నిర్దేశించి టార్గెట్లు పేరుతో ఉద్యోగులపై ఒత్తిడి చేయడం సరికాదని తెలిపారు. సచివాలయ ఉద్యోగుల మరణాలపై అధికారులు,ఉద్యోగ సంఘ నాయకులతో విచారణ కమిటీ నియమించి, కారణాలను అన్వేషించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి అసోసియేషన్ పక్షాన లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు వ్యక్తిగత,ఉద్యోగ బాధ్యతలను చాలెంజ్ గా తీసుకొని ఒత్తిళ్ళను అధికమించాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడడం పిరికితనంతో కూడిన చర్యలుగా అభిప్రాయ పడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఉద్యోగి రోజుకు ఆరు గంటలు తెలివితేటలు,ప్రతిభావంతం గా పనిచేస్తే చాలని చెబుతుండగా క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితులు కనబడడం లేదని సురేష్ బాబు వాపోయారు. సచివాలయ ఉద్యోగుల పని ఒత్తిడి,సమస్యలు తెలుసుకోవడానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలని కోరారు. మరణించిన సబిత కుటుంబ సభ్యులకు తక్షణమే కారుణ్య నియామకము కింద ఉద్యోగం ఇవ్వాలని అందుకు అవసరమైన సహకారం అందించడానికి అసోసియేషన్ పక్షాన అండగా ఉంటామని సురేష్ బాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు మేడేపల్లి సుబ్బారావు,సి హెచ్ కృష్ణ కాంత్,గుంటూరు నరేష్, రోహిత్ కృష్ణ,మాజీ సర్పంచ్ నీలా గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో చీఫ్ విప్ జీవీ



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్):** ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఈరోజు ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు పుష్ప గుచ్ఛాలతో చీఫ్ విప్ జీవీ స్వాగతం పలికారు. శాసనసభలోని స్పీకర్ కార్యాలయంలో జరిగిన బిఏసి సమావేశానికి ముఖ్యమంత్రితో కలిసి హాజరయ్యారు. బిఏసీ సమావేశంలో నిర్ణయాలు, అసెంబ్లీ నిర్వహణపై తన అభిప్రాయాన్ని జీవీ తెలియజేశారు. శాసనసభ సమావేశాలు అందరూ దృష్టిలో పెట్టుకుని విప్ లతో జీవి ఆంజనేయులు ఇప్పటికే సమావేశమై సూచనలు చేశారు. అసెంబ్లీ సమావేశాలు అర్థవంతంగా జరిగి, ప్రజా సమస్యలు కీలక అంశాలపై చర్చ జరిగేలా ముఖ్యమంత్రి సూచనల మేరకు జీవి ఆంజనేయులు సభ్యులకు సూచించారు.

# ప్రతి పదంలో ప్రజల భవిత పట్ల ఆరాటం

○ పునరుజ్జీవనం నుంచి శిఖరాగ్ర దిశగా రాష్ట్ర పయనానికి సమగ్ర దర్శని

○ గవర్నర్ ప్రసంగంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర విభజనతో మొదలైన బాలారిష్టాలతో పాటు గత ప్రభుత్వ విధ్వంసక పాలనతో ఎదురైన పెను సవాళ్లను అధిగమిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న సమగ్ర యాగానికి బుధవారం నాటి గవర్నర్ ప్రసంగం అద్దంపట్టిందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఉభయ సభల సభ్యులనుద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగంలో ప్రతి పదంలో రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిత పట్ల కూటమి ప్రభుత్వం యొక్క నిరంతర ఆరాటం, శ్రమ ప్రతిబింబించాయని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'పునరుజ్జీవనం నుంచి ఉన్నత శిఖరాల అధిరోహణ' అన్న ప్రధాన ఇతివృత్తంతో దార్శనికుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు అలుపెరుగని శ్రమతో సవాళ్లను అవకాశాలుగా తీసుకుని రాష్ట్రం ముందుకుపోతున్న వైనాన్ని గవర్నర్ కళ్లకు కట్టేలా వివరించారని మంత్రి అన్నారు. ఇందులో భాగంగా 2019-24 కాలంలో అప్పటి ప్రభుత్వం సృష్టించిన విధ్వంసాన్ని, దాని పరిణామాలను గవర్నర్ వివరించడం ఎంతో సందర్భోచితంగా ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. అప్పటి విధ్వంసం నుంచి తేరుకుంటూ 'క్వాంటం కంప్యూటింగ్' దిశగా అడుగులేస్తున్న రాష్ట్రం ఉన్నత శిఖరాల్ని అధిరోహించి స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నడిపిస్తున్న తీరును అందరికీ అర్థమయ్యేలా గవర్నర్ ఆవిష్కరించారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

నాణ్యమైన మానవ వనరుల అభివృద్ధికి అత్యంత కీలకమైన ఆరోగ్య రంగంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక మార్పుల్ని సవివరంగా తెలిపినందుకు గవర్నర్‌కు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. 2024 ఎన్నికల్లో భారీ స్థాయిలో కూటమికి మద్దతిచ్చిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలు, చర్యలు సత్ఫలితాలనిస్తున్న వైనాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతి తీరును గవర్నర్ వివరించడాన్ని ఓర్చుకోలేక మాజీ సిఎం శ్రీ జగన్మోహన్ రెడ్డి, ఇతర వైసిపి సభ్యులు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం, తర్వాత సభ నుంచి నిష్క్రమించడాన్ని మంత్రి ఖండించారు.

## 'వికసిత భారత్'కు దీనదయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలే పునాదులు

○ బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త, భారతీయ జనసంఘ్ నిర్మాత పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో 'సమర్పణ దివస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాలు, నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, దేశానికి మార్గదర్శకమైన సిద్ధాంతాలను అందించిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. 1968 ఫిబ్రవరి 11న ఆయన అనుమానాస్పదంగా మృతి చెందడం దేశానికి తీరని లోటని అన్నారు. జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ లక్ష్యమని స్పష్టం చేశారు.

భారతీయ జనతా పార్టీ సిద్ధాంత పునాదులు ఉపాధ్యాయ ఆలోచనలపై నిర్మితమయ్యాయని చెప్పారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీతో కలిసి పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ, దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేశారని జయప్రకాష్ పేర్కొన్నారు. ఆయన ప్రతిపాదించిన 'ఏకాత్మ మానవతావాదం' సమగ్రమైన, సమైక్య భారతదేశ నిర్మాణానికి దిక్సూచిగా నిలుస్తోందని తెలిపారు. ఈ సిద్ధాంతం యువతలో జాతీయ భావనను పెంపొందిస్తోందని అన్నారు. ఉపాధ్యాయ జీవన ప్రస్థానాన్ని వివరిస్తూ, 1916 సెప్టెంబర్ 25న ఉత్తరప్రదేశ్‌లో పేద కుటుంబంలో జన్మించి, చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని చెప్పారు. పేదరికంలో పెరిగినా క్రమశిక్షణ, విలువలు, సేవాభావంతో ఎదిగి, దేశహితమే పరమావధిగా జీవించారని కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయ సందేశాన్ని పార్టీ కార్యకర్తలకే కాకుండా సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కార్యక్రమ కన్వీనర్ లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శులు బొడ్డు నాగలక్ష్మి, కోలపల్లి గణేష్, పైలా సురేష్, డాక్టర్ లక్ష్మీ, షర్మిలా ఖాతున్, రత్నకుమారి, ప్రవీణ్ జైన్ రాంకా తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ రూల్స్ -2026 పై రిజిస్టర్డ్ సంఘాల అభిప్రాయాలు తీసుకోవాలి

○ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల పెన్షన్ విధానం లో కీలక మార్పులు తీసుకొస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "నూతన పెన్షన్ రూల్స్ -2026" ముసాయిదా పై అభిప్రాయం తెలియ చేయడానికి రిజిస్టర్డ్ సంఘాలకు కూడా అవకాశం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి నాగమునెయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పెన్షన్ రూల్స్ ముసాయిదా లో కొన్ని అంశాలు ఉద్యోగులు, ఉపాధ్యాయులలో ఆందోళన కలిగిస్తున్నాయి అని అన్నారు. 33 సంవత్సరాల గరిష్ట అర్హత సేవ అనే పరిమితి విధించడం వల్ల ఉద్యోగి 33 ఏళ్లకు మించి ఎంతకాలం పని చేసినా అదనపు సేవకు పెన్షన్ లో ఎటువంటి అదనపు లాభం ఉండదు అన్నారు. 33 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన వెంటనే తప్పనిసరిగా పదవీవిరమణ కావాల్సిన అవసరం లేదని ఒకవైపు చెప్తూ ప్రజా ప్రయోజనం పేరిట ఉద్యోగిని పదవీ విరమణ చేయించేలా నియామక అధికారికి విశేష అధికారాలు కట్టబెట్టడం అనేక వివాదాలకు దారితేసేలా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ జీతం నష్టం సెలవు పై వెళ్లిన ఉద్యోగులు తమ పెన్షన్ అర్హతను కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం మేరకు రిజిస్టర్డ్ ఉద్యోగ సంఘాలను కూడా చర్చలకు పిలిస్తే ఉద్యోగులకు మరింత మేలు జరగడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

## సమర్పణ్ దివస్'గా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్) :** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని 'సమర్పణ్ దివస్'గా మంగళగిరిలో ఘనంగా నిర్వహించారు. మంగళగిరి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏకాత్మ మానవవాదం, అంత్యోదయ సిద్ధాంతాల ద్వారా సమాజంలోని చిట్టచివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ భారత రాజకీయ తత్వశాస్త్రంలో "ఏకాత్మ మానవవాదం" సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, భారతీయ జనసంఘ్‌కు మేధావి మార్గదర్శకుడిగా గుర్తింపు పొందారు. సమాజంలోని చిట్టచివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా "అంత్యోదయ" భావనను ఆచరణలోకి తీసుకువచ్చిన త్యాగశీలి నాయకుడిగా దేశవ్యాప్తంగా ఆదరణ పొందారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, రాష్ట్ర ఫీవర్ సెల్ అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి కమల కృష్ణ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కెర యశోద కృష్ణ, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పదమటి రాధాకృష్ణ, యువ మోర్చా మంగళగిరి కన్వీనర్ జంజనం కార్తికేయన్, పట్టణ కార్యదర్శులు పిల్లి నాగేశ్వరరావు, సోమశేఖర్, పట్టణ కార్యవర్గ సభ్యులు నందం యశోద కుమార్, బాబు జేవీఎస్ ప్రసాద్, సంగబత్తుల నరసయ్య, పేరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలి : నోబుల్ టీచర్స్ అసోసియేషన్



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే పీఎఫ్ సౌకర్యం కల్పించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. 2022 నుంచి మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం నిలిచిపోయిందని, దీనివల్ల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం నాయకులు పేర్కొన్నారు.

ఈ విషయమై బుధవారం గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషాను సంఘ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే పీఎఫ్ అకౌంట్లు తెరిచి, పీఎఫ్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు పి. సాయి విశ్వనాథ్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ పి. లలిత బాబు, రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, గుంటూరు నగర అధ్యక్షుడు కె. వి. రాఘవులు, ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు టి. రవి, వెంకటేశ్వర్లు నాయక్, జలగం రామారావు, మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎన్. వేణుగోపాల్, ఎస్‌బీఎన్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కె. పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు-పెన్షనర్లకు న్యాయం చేయాలి

○ ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** కూటమి ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకున్న ఉద్యోగులు, పెన్షనర్లకు న్యాయం చేయాలని ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. చనిపోయిన, రిటైర్ అయిన ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యతతో బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ నెల 5న విజయవాడలో సుమారు 12 వేల మంది ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపిజేఏసి అమరావతి నాల్గవ రాష్ట్ర మహాసభలో తీసుకున్న తీర్మానాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ మంగళవారం సచివాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్‌కు లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశామని బొప్పరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఏపిజేఏసి అమరావతికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని చీఫ్ సెక్రటరీకి పరిచయం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ.25 వేల కోట్లతో పాటు ప్రస్తుతం సుమారు రూ.40 వేల కోట్లకు చేరుకున్నాయని పేర్కొన్నారు. వెంటనే రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు రిటైర్మెంట్ సెటిల్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరారు. సర్వీసులో ఉన్న ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల వివరాలను ప్రతి ఉద్యోగి పే స్లిప్పుల్లో స్పష్టంగా నమోదు చేసి తెలియజేయాలని డిమాండ్ చేశారు. 11వ పీఆర్సీ బకాయిలు, సరెండర్ లీవులు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర అంశాలను వెంటనే పరిష్కరించాలని, 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించి మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని తీర్మానంలో పేర్కొన్నట్లు తెలిపారు.

పెన్షనర్లకు నిలిపివేసిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను గతంలో తగ్గించిన 10 శాతం నుంచి మళ్లీ 15 శాతానికి పునరుద్ధరించాలని, అలాగే ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు, వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు, పదివేలలోపు పెన్షన్ పొందుతున్న వారికి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా మహిళా ఉద్యోగులకు ప్రయోజనం కలిగించేలా చైల్డ్‌కేర్ లీవ్‌కు ఉన్న వయో పరిమితిని సడలిస్తూ, ఉద్యోగి రిటైర్ అయ్యేలోగా ఎప్పుడైనా వినియోగించుకునే అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని మహాసభలో అభినందించిన విషయాన్ని కూడా లేఖలో ప్రస్తావించినట్లు తెలిపారు.

ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు విలీనానంతరం గత ప్రభుత్వం తొలగించిన సౌకర్యాలను పునరుద్ధరిస్తూ ఇటీవల 11 జీఓలు జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశామని బొప్పరాజు పేర్కొన్నారు. చీఫ్ సెక్రటరీని కలిసిన వారిలో ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర నాయకులు టి.వి. ఫణిపేర్రాజు, తిమ్మసర్తి నాగేశ్వరరావు, కె. సంగీతరావు, జనుకుల శ్రీనివాసరావు, పి.ఎస్.ఎస్.ఎన్.పి. శాస్త్రి, యస్. మల్లేశ్వరరావు, జి. శివానందరెడ్డి, సంసాని శ్రీనివాసరావు, కె. వెంకటేశ్వరరావు, వేల్పుల ఆర్లయ్య, కె. చంద్రశేఖర్, అనుదీప్ యాదవ్, పి. రవిప్రసాద్, మందపాటి శంకరరావు, బత్తిన రామకృష్ణ, పౌరే లక్ష్మి, నర్రా సీతామహాలక్ష్మి, యస్.కె. మోతీ తదితరులు ఉన్నారు.

# ఏపీ జేఏసీ అధ్యక్షులుగా విద్యాసాగర్ ఏకగ్రీవ ఎన్నిక





**విజయవాడి(జర్నలిస్ట్ ఫైల్):** ఏపీ జేఏసీ చైర్మన్‌గా, ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడైన అలవర్తి విద్యాసాగర్‌ను జేఏసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఎన్జీజీవో హోంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యలపై చర్చించారు.

అనంతరం జరిగిన మీడియా సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా వేతన సవరణ కమిటీ (పీఆర్సీ) చైర్మన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 33 ఏళ్ల సర్వీసు నిబంధన కొత్తది కాదని, గత నాలుగు దశాబ్దాలుగా అమల్లో ఉందని తెలిపారు. ఈ విషయంలో అవాస్తవ ప్రచారాలను నమ్మవద్దని ఉద్యోగులకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చట్టబద్ధంగా లభించిన హక్కులు దూరమయ్యేలా చేసే ఏ నిబంధననైనా అంగీకరించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏ మార్పు చేయాలన్నా ముందుగా ఉద్యోగ సంఘాలతో చర్చించి, వారి అంగీకారంతోనే నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.

ఈ నెల 20లోపు సంఘాల అభ్యంతరాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పారు.

ప్రభుత్వం నవంబరులో ఇచ్చిన ఆరు హామీల్లో అయిదింటికి ఉత్తర్వులు వెలువడ్డాయని గుర్తు చేశారు. సిపిఎస్‌లో ఉన్న ఉద్యోగులను నిబంధనల ప్రకారం ఓపిఎస్‌లోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల పాఠశాల ఉద్యోగులకు కూడా సంవత్సరాల సేవ అనంతరం పదవీ విరమణ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, పెన్షనర్లకు గతంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని కోరారు. వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లలో జరిగిన నష్టాన్ని పూడ్చాలని అన్నారు.

రానున్న రోజుల్లో జేఏసీని మండల స్థాయిలో పునర్వ్యవస్థీకరిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సహకరిస్తున్నామని, అదే సమయంలో ఉద్యోగుల సహేతుకమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.

జేఏసీ సెక్రటరీ జనరల్ కేవీఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ టీచర్లలో సుమారు 950 మంది మృతి చెందారని, వారి కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విధివిధానాలను సరళతరం చేసి 950 కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో డీవీ రమణ, ఎం. రఘునాథరెడ్డి, జి. హృదయరాజు, బి. సాంబశివరావు, వై. శ్రీనివాసరావు, ఎన్. చంద్రశేఖర్, బండి శ్రీనివాసరావు, పీవీ సాయికుమార్, పి. మధుకరబాబు, బి. జానకి, ఎస్. విద్య, సి.ఎం. దాసు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467